జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 76 | హైదరాబాద్, జనవరి 06 గురువారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# పంజాబ్‌లో భద్రతా లోపం

## ప్రధాని నరేంద్ర మోడీ ర్యాలీ రద్దు

ఢిల్లీ: భారీ వర్షాల కారణంగా ప్రధాని నరేంద్ర మోడీ ఫిరోజ్‌పూర్ ర్యాలీని రద్దు చేశారు. బుధవారం ఉదయం ఫిరోజ్‌పూర్‌లో అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసేందుకు ప్రధాని మోడీ పంజాబ్ చేరుకున్నారు. మోడీ షెడ్యూల్ ప్రకారం, ఢిల్లీ అమృత్‌సర్ కత్రా ఎక్స్‌ప్రెస్‌వే, PGIMER శాటిలైట్ సెంటర్‌తో సహా రూ. 42,750 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ఇక్కడ ర్యాలీ స్థలం నుండి శంకుస్థాపన చేయాలని నిర్ణయించారు. బుధవారం ఉదయం, ప్రధాని మోడీ విమానంలో బటిండాలో దిగారు.



ఆ తర్వాత భారతదేశం పాకిస్తాన్ సరిహద్దు సమీపంలో ఉన్న జిల్లాకు బయలుదేరారు. రెండేళ్ల తర్వాత ప్రధాని మోడీ ఈరోజు పంజాబ్ చేరుకున్నారు. అదే సమయంలో ప్రభుత్వం వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకున్న తర్వాత ప్రధాని రాష్ట్రానికి రావడం ఇదే తొలిసారి. ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనకు ముందు రాష్ట్రంలోని ఫిరోజ్‌పూర్ జిల్లాలో దాదాపు 10,000 మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. మరోవైపు పంజాబ్ పర్యటనలో ప్రధాని మోడీకి నిరసన సెగ తగిలింది. అన్నదాతల ఆందోళన మోడీ టూర్‌కు అడ్డంకిగా మారింది. ఫలితంగా పంజాబ్ పర్యటనను అర్ధంతరంగా రద్దు చేసుకున్నారు. ఇటీవల కాలంగా రాష్ట్రాల్లో వరుస పర్యటనలు జరుపుతున్నారు ప్రధాని మోడీ. నేడు పంజాబ్ పర్యటనకు వెళ్లారు. అక్కడ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల్లో పాల్గొనాల్సి ఉంది. మోడీ పర్యటనను నిరసిస్తూ.. రైతులు ఎక్కడికక్కడ రోడ్లను దిగ్బంధించారు. మోడీ కాన్వాయ్ ముందుకు కదిలే పరిస్థితి లేకుండా పోయింది. చేసేది లేక ప్రధాని మోడీ తన పర్యటనను అర్ధంతరంగా రద్దు చేసుకున్నారు. భద్రతా కారణాల రీత్యా ఫిరోజ్‌పూర్ టూర్ రద్దు అయ్యినట్లు అధికారులు తెలిపారు. ప్రధాని మోడీ కాన్వాయ్ 20 నిమిషాల (మిగతా 2లో..)





స్నేహ గ్రూప్ చైర్మన్ కటికల శివ భాగ్య రావు మరియు మాస్టర్ కీ టీవీ మేనేజింగ్ డైరెక్టర్ జె బి రాజులను స్నేహ గ్రూప్ సీఈఓ జి మనోరంజన్ , మరియు ప్రొఫెసర్ రాచమల్ల శ్యాంసుందర్, స్నేహ క్లబ్ తెలంగాణ ప్రెసిడెంట్, పర్లపల్లి నారాయణ , ఫౌండర్ ఆఫ్ పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్, కుసుమ భోగరాజు ఫౌండర్ ఆఫ్ ఆదర్శ ఫౌండేషన్ లు మర్యాదపూర్వకంగా కలసి వారికి పుష్పగుచ్ఛము లు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కటికల శివ భాగ్యరావుబహుజన బహుజనుల కోసం విభిన్న సంస్థలు స్థాపించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ బహుజనాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు

## హైకోర్టులో... బండి సంజయ్‌కి ఊరట



హైదరాబాద్: హైకోర్టులో బండి సంజయ్‌కి ఊరట లభించింది. సంజయ్‌ను విడుదల చేయాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. జ్యూడీషియల్ రిమాండ్ పై హైకోర్టు స్టే విధించింది. వ్యక్తిగత పూచి 40 వేల బాండ్ పై విడుదల చేయాలని జైళ్ల శాఖ డీజీని హైకోర్టు ఆదేశించింది. కొవిడ్ నిబంధనలను ఉల్లంఘించారని రిమాండ్‌కు ఆదేశాలివ్వడం సరికాదని హైకోర్టు పేర్కొంది. ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈనెల 7కు హైకోర్టు వాయిదా వేసింది.

## జేపీ నడ్డాపై నిప్పులు చెరిగిన కేటీఆర్

### చీకట్లో గాడ్సే గొప్పోడంటారు..
### బయటకు వచ్చి గాంధీకి నివాళులా..?
### జేపీ నడ్డా అంటే అబద్దాల అడ్డా



హైదరాబాద్ : బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డాకు బండి సంజయ్ కు పెద్ద తేడా లేదన్నారు మంత్రి కేటీఆర్. కేసీఆర్ పై నడ్డా చిల్లర కామెంట్స్ చేశారన్నారు. నడ్డా కేసీఆర్ పై చిల్లర కామెంట్స్ చేశారన్నారు. జాతీయ స్థాయి నాయకుడు ఇంత నీచంగా మాట్లాడుతారని అనుకోలేదన్నారు. బీజేపీ అంటే బక్వాజ్ జుమ్లా పార్టీ అని అన్నారు. ఏడేళ్లలో బీజేపీ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేదన్నారు. హిందూ ముస్లీంల మధ్య చిచ్చుపెట్టి ఓట్లు దండుకోవడమే తెలుసన్నారు. బీజేపీలో బండైనా..గుండైనా ఎవరైనా ఒకటేనన్నారు. జేపీ నడ్డా అంటే అబద్దాల నడ్డా అని అన్నారు.నడ్డా ప్రజాస్వామ్యంపై మాట్లాడటం దెయ్యాలు వేదాలు చెప్పినట్లుగా ఉందన్నారు. చీకట్లో గాడ్సే గొప్పోడంటారు..బయటకొచ్చి గాంధీకి నివాళులర్పిస్తారా అని అన్నారు. రోడ్డుపై అరగంట నిలబెట్టిన పరిస్థితి ఏ ప్రధానికి రాలేదన్నారు కేటీఆర్.కేంద్రప్రభుత్వ కిసాన్ సమ్మాన్ కు స్ఫూర్తి రైతు బంధు కాదా అని ప్రశ్నించారు. తాము3 వేల కోట్ల ప్రజా ధనంతో విగ్రహాలు పెట్టలేదన్నారు. మేకిన్ ఇండియా అని చెప్పి మేకిన్ చైనా విగ్రహాలు పెట్టారన్నారు.

## తెలంగాణలో భారీగా పెరిగిన కరోనా కేసులు



హైదరాబాద్ : రాష్ట్రంలో కోవిడ్ మహమ్మారి మరోసారి ప్రతాపం చూపుతోంది. రోజువారీ కేసుల సంఖ్య భారీగా పెరుగుతోంది. గత 24 గంటల్లో రాష్ట్రంలో 42,531 టెస్టులు నిర్వహించగా 1520 మందికి కరోనా నిర్ధారణ అయింది. 209 మంది వైరస్ నుంచి కోలుకోగా.. ఒకరు చనిపోయారు. కరోనా బారినపడి ఇప్పటి వరకు మృతి చెందిన వారి సంఖ్య 4,034కు చేరింది. ప్రస్తుతం తెలంగాణలో కేసుల పెరుగుదల 0.58 శాతంగా ఉండగా.. 6,168 యాక్టివ్ కేసులు ఉన్నాయి. (మిగతా 2లో..)

## కాంగ్రెస్‌కు సునీల్ జాఖర్ షాక్..!



చండీగఢ్: ప్రధాని మోదీ పంజాబ్ పర్యటనలో ఎలాంటి భద్రతా లోపం లేదని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో సహా కాంగ్రెస్ పార్టీ నేతలంతా చెబుతుంటే ఆ పార్టీ సీనియర్ నేత సునీల్ జాఖర్ మాత్రం కాంగ్రెస్‌కు షాక్ ఇచ్చారు. పరోక్షంగా బీజేపీ వాదనను సమర్థించారు. ప్రధాని పర్యటనలో భద్రతా లోపం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని, ఇది 'పంజాబియత్'కు (పంజాబీ సంప్రదాయాలకు) విరుద్ధమని వ్యాఖ్యానించారు.పంజాబ్ సీఎం చన్నీ"ఇవాళ ఏదైతే జరిగిందో అది ఆమోదయోగ్యం కాదు. పంజాబీయత్‌కు వ్యతిరేకం. ఫిరోజ్‌పూర్‌లో ఏర్పాటు చేసిన బీజేపీ రాజకీయ ర్యాలీకి ఎలాంటి ఆటంకాలు (మిగతా 2లో..)

## తమిళనాడులో నేటి నుంచి నైట్ కర్ఫ్యూ



చెన్నై: కరోనా మరోసారి పంజా విసురుతుండటంతో తమిళనాడు సర్కారు అప్రమత్తమైంది. ఆంక్షలు మరింత కఠినం చేస్తూ నిర్ణయం తీసుకుంది. గురువారం నుంచి రాష్ట్రంలో నైట్ కర్ఫ్యూ అమలు చేయనున్నట్లు సీఎం స్టాలిన్ ప్రకటించారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5గంటల వరకు కర్ఫ్యూ విధించనున్నట్లు చెప్పారు. ఆదివారం పూర్తిస్థాయిలో లాక్?డౌన్ అమల్లో ఉంటుందని స్టాలిన్ స్పష్టం చేశారు. ఆదివారం ఉదయం 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు టేక్ అవే సర్వీస్ అందించేందుకు రెస్టారెంట్లకు పర్మిషన్ ఇచ్చారు. (మిగతా 2లో..)




# ఘోర ప్రమాదం..

## బస్సు.. గ్యాస్ సిలెండర్ లారీ ఢీ.. 17 మంది మృతి..భారీ సంఖ్యలో క్షతగాత్రులు!

జార్ఖండ్: జార్ఖండ్‌లోని పాకూర్‌లో బుధవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 17 మంది మరణించారు. సాహిబ్‌గంజ్‌లోని బర్హర్వా నుంచి దుమ్కాకు వెళ్తున్న బస్సు లిట్టిపాడు-అమ్డవర రహదారిపై పాడేర్‌కోలా సమీపంలో గ్యాస్ సిలిండర్లతో కూడిన ట్రక్కును ఢీకొట్టింది. బస్సులో మొత్తం 55 మందికి పైగా ఉన్నారు. ఈ ఘటనలో దాదాపు 31 మంది గాయపడ్డారు. 16 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు పాకూర్ ఎస్పీ హెచ్‌పీ జనార్దన్ తెలిపారు. ఇందులో 14 మందిని గుర్తించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 1 వ్యక్తి మృతి చెందాడు. బస్సులోపల ఉన్న వారిని బయటకు తీసే పని



దాదాపు 3 గంటల్లో పూర్తయింది. దట్టమైన పొగమంచు ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు.

### మృతులకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల సాయం..

ప్రమాదంలో మరణించిన వారి బంధువులకు జార?ండ్ ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ.లక్ష సాయం ప్రకటించింది. అదే సమయంలో, క్షతగాత్రులకు ఒక్కొక్కరికి రూ.10,000 సహాయంతో పూర్తి చికిత్స ఖర్చును భరించాలని నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రకటనను పాకూర్ డిప్యూటీ కమిషనర్ వరుణ్ రంజన్ ధృవీకరించారు.

### బస్సు బాడీని కోసి క్షతగాత్రులను బయటకు తీశారు

బస్సు, లారీ ఢీకొనడంతో రెండు వాహనాలు ధ్వంసమయ్యాయి. కుదుపుతో చాలా మంది బస్సు బయట పడిపోయారు. చాలా మంది లోపల చిక్కుకున్నారు. ప్రమాదం తర్వాత బస్సు బాడీని గ్యాస్ కట్టర్‌తో కోసి ప్రయాణీకులను బయటకు తీశారు. బస్సు డ్రైవర్ సజీవంగానే ఉన్నట్లు సమాచారం. అతను బస్సులో ఇరుక్కుపోయాడు. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని స్థానికులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన 24 మందిని ఆసుపత్రిలో చేర్చారు. (మిగతా 2లో..)

# నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మద్దెల శివకుమార్ సౌజన్యంతో మహిళలకు చీరల పంపిణీ!

## మహిళలందరూ స్వయం ఉపాధితో అభివృద్ధి లోకి రావాలి!

## పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దెల శివ కుమార్!



భద్రాద్రి, కొత్తగూడెం: నేడు మహిళలందరూ ఎంతో చైతన్యవంతులు అయ్యారని మహిళాభ్యుదయం కోసం ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకొని స్వయంశక్తితో స్వయం ఉపాధితో మహిళలందరూ అభివృద్ధిలోకి రావాలని మహిళా సాధికారతను నిరూపించాలని నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దెల శివకుమార్ ఉద్ఘాటించారు05 01 2022 నాడు నూతన సంవత్సరం సందర్భంగా నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మద్దెల శివకుమార్ తన స్వంత సౌజన్యంతో దాదాపు 8 వేల విలువగల 20 చీరలను 20 మంది మహిళలకు గౌరవ సర్పంచ్ శ్రీ బండి రమేష్ మరియు పంచాయతీ సెక్రటరీ శ్రీ ఇ జ హెద్. గారి చేతులమీదుగా పంపిణీ చేశారు అంతేగాక అందరికీ నూతన సంవత్సర క్యాలెండర్ లను బహుకరించారు. ఈ సందర్భంగా మద్దెల మాట్లాడుతూనూతన సంవత్సరం సందర్భంగా నిమ్మలగూడెం గ్రామము గ్రామ ప్రజలుఆనందం ఆరోగ్యం ఐశ్వర్యం తో విలసిల్లాలని విద్యార్థినీ విద్యార్థులు అందరూ కష్టపడి చదివి ఉన్నత స్థానాలను పొందాలని తాను తప్పకుండా ఈ పాఠశాల అభివృద్ధి తోపాటు గ్రామ అభివృద్ధిలో కూడా భాగస్వామ్యం వహిస్తానని హర్షధ్వానాల మధ్య మద్దెల హామీ ఇచ్చారు. చివరగా గ్రామ సర్పంచ్ ఈ బండి రమేష్ మాట్లాడుతూ శివ కుమార్ సార్ వచ్చాక పాఠశాల ఎంతో అభివృద్ధి చెందిందని విద్యార్థులు కూడా అభివృద్ధి చెంది నా రని వారు గ్రామ అభివృద్ధి కూడా దోహదపడు తున్నారని అటువంటి గొప్ప వ్యక్తి మా పాఠశాలలో పని చేయడం మా అదృష్టమని మద్దెల ను అభినందించారు. అనంతరం అతిథులకు గ్రామస్తులకు మహిళలకు విద్యార్థినీ విద్యార్థులు అందరికీ స్వీట్లు బిస్కెట్లు చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దెల శివ కుమార్గ్రామ సర్పంచ్ బండి రమేష్ పంచాయతీ సెక్రెటరీ ఇజహెద్ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీమతి రజిత సహఉపాధ్యాయులు మహమ్మద్ షఫీ అహ్మద్ ఆశ వర్కర్ శ్రీమతి సరోజఅంగన్వాడీ టీచర్ శ్రీమతి ప్రమీల విద్యా కమిటీ సభ్యులు బండి రమేష్ గ్రామ పెద్దలు బండి వెంకన్న ఉష లావణ్య పల్లవి పద్మ పుల్లమ్మ నాగమ్మ లలిత పాల్గొన్నారు



బుధవారం అరవింద్ నగర్, పవన్ నగర్ మరియు వి ఆర్ నగర్ కాలనీలలో వివిధ పనులు ప్రారంభించిన కార్యక్రమంలో మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లు శ్రీ.సుర్వీ శ్రీనివాస గౌడ్, పంగా హరిబాబు, మాజీ వార్డ్ సభ్యులు సాయి నాథ్ గౌడ్, కాలనీ పెద్దలు బి. మునిరత్నం, ఎన్. కోటేశ్వర రావు స్నేహ టి వి డైరెక్టర్ , టి ఆర్ సుబ్రహ్మణ్యం, ఎస్.వెంకటేశ్వర రావు మరియు కాలనీ అధ్యక్ష కార్యదర్శులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మాస్టర్ కీ టీవీ ఇన్పుట్ ఎడిటర్ దుర్గాప్రసాద్, మరియు జూనియర్ అకౌంటెంట్ వసుంధరల జన్మదిన వేడుకలు ఛానల్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సహచర ఉద్యోగులు బర్త్?డే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహా హెచ్ ఆర్ అండ్ ఏజీఎం పద్మశర్మ, డైరెక్టర్ ఫైనాన్స్ సుబ్బారావు ప్రజా పాలన న్యూస్ ఎడిటర్ భాస్కరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఒకరికొకరు సహకరించుకుంటూ సంస్థ పురోభివృద్ధికి కృషి చేయాలన్నారు కార్యక్రమంలో ఛానల్ సిబ్బంది, రాము, మధు, మనోహర్, పురుషోత్తం, అరుణ్, లెనిన్, రవి, అఖిలేష్, అరుణ, ప్రసున్న, లలిత, మోనిక, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘోర ప్రమాదం..

(మొదటి పేజీ తరువాయి)

వాస్తవానికి, కృష్ణ రజత్ బస్సు.. ఎల్పిజి సిలిండర్లతో నిండిన ట్రక్కు మధ్య ఢీకొనడంతో రెండు వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నాయి. పోలీసులు అన్ని మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించారు. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే స్థానికులు ముందుగా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అధికారులు, పోలీసులు రాకముందే సహాయక, సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. ప్రమాదం జరిగిన తర్వాత జిల్లా అధికార యంత్రాంగం, పోలీసు ఉన్నతాధికారుల బృందం కూడా సంఘటనా స్థలానికి చేరుకుంది.

**పొగమంచు కారణంగానే..**

భారీగా కురిసిన పొగమంచు కారణంగానే ప్రమాదం జరిగిందని పోలీసు అధికారులు అంచనా వేస్తున్నారు. పొగమంచు కారణంగానే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఎదురుగా వస్తున్న బస్సును లారీ డ్రైవర్ చూడలేదు. నేరుగా బస్సును ఢీకొట్టాడు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో కూర్చున్న పలువురు నిద్రిస్తున్నారు. దీంతో కోలుకోవడానికి ఎవరికీ సమయం దొరకడం లేదు. మృత దేహాలను గుర్తించేందుకు టీమ్ను ఏర్పాటు చేశారు. మృతదేహాలను గుర్తించడంలో ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, పోలీసులు నలుగురు సభ్యుల బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందం ప్రమాదంలో గాయపడిన వారి సహాయంతో మరణించిన వారిని గుర్తించే పనిలో నిమగ్నమై ఉంది. మృతుల్లో చాలా మందికి ఎలాంటి పత్రాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.

**సీఎం సంతాపం:**

పాకూర్లో జరిగిన రోడ్డు ప్రమాదంపై జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ సంతాపం వ్యక్తం చేశారు. అతను సోషల్ మీడియాలో ఇలా వ్రాశాడు 'పాకూర్ నుండి లిట్టిపరా-అమ్డపర రోడ్డు ప్రమాదం హృదయాన్ని కదిలించే వార్తతో నా మనస్సు చాలా బాధపడింది. భగవంతుడు మృతుల ఆత్మకు శాంతి చేకూర్చాలని, మృతుల కుటుంబాలకు దుఃఖాన్ని భరించే శక్తిని ప్రసాదించాలని కోరుకుంటున్నాను.' క్షతగాత్రులకు సరైన చికిత్స అందించాలని జిల్లా యంత్రాంగానికి సీఎం ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదంపై డీసీ వరుణ్రంజన్ విచారణకు ఆదేశించారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## పంజాబ్లో భద్రతా లోపం

(మొదటి పేజీ తరువాయి)

పాటు రోడ్డుపైనే ఆగిపోయింది. తర్వాత వెనుదిరిగి ఎయిర్పోర్ట్కు వెళ్లారు ప్రధాని. ఈ ఘటనపై కేంద్ర హెూంశాఖ సీరియస్ అయింది. భద్రతాలోపంపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. స్పందించిన సీఎం చరణ్జిత్ సింగ్ చన్నీ.. భారత ప్రధాని భద్రతా చర్యల్లో లోపం లేదని స్పష్టం చేశారు. మరోవైపు, ప్రధాని హాజరయ్యే ర్యాలీకి ప్రజలు రాకుండా అడ్డుకోవడాన్ని తప్పుబట్టారు బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా. ప్రధాని సభకు ప్రజలు రాకుండా పోలీసులు కుట్ర చేశారని ఆరోపించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు పంజాబ్ సీఎం చన్నీ ఏమాత్రం ఇష్టపడలేదని విమర్శించారు. ఇదిలావుంటే, పంజాబ్లోని ఫిరోజ్పూర్ ర్యాలీలో ప్రధాని మోడీ పర్యటన రద్దు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. అయితే, శంకుస్థాపన కార్యక్రమం ఎలా నిర్వహించాలనే దానిపై సమాచారం లేదు. మరోవైపు, బుధవారం ఫిరోజ్పూర్లో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన నేపథ్యంలో తగిన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జి.నాగేశ్వరరావు తెలిపారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల కోసం పంజాబ్ పోలీసులు ఎన్ఎస్జి, ఆర్మీ, బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్తో సమన్వయంతో పనిచేస్తున్నారు. యాంటీ డ్రోన్ బృందాన్ని కూడా రంగంలోకి దింపారు.

## తాళ్లూరి మరియమ్మ కు నివాళులర్పించిన టిఆర్ఎస్ జిల్లా నాయకులు కోటా రాంబాబు






బోనకల్ జనవరి 5 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని సీతానగరం గ్రామంలో ఇటీవల మరణించిన తాళ్లూరి మరియమ్మ దశదిన కర్మ కు టిఆర్ఎస్ జిల్లా నాయకులు కోటా రాంబాబు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం రా పల్లి గ్రామంలో రాజశేఖర్ సుధా ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి నారు. ఈ కార్యక్రమంలో లో చిలక నాగరాజు, కటారు నాగేశ్వరరావు, ఊటుకూరి బాలకృష్ణ, ఇరుగు లెనిన్, మోదుగు సుందర్, దారెల్లి సురేష్, మరియు టి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోవిందాపురం ఎల్ గ్రామంలో దుప్పట్లు పంపిణీ

### సహాయకులు ఫాస్టర్ కుక్కల కోటేశ్వరరావు, కంచర్ల బాబు



బోనకల్, జనవరి 5 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో పాస్టర్ కుక్కల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో హైదరాబాద్ నుంచి వచ్చిన ఫాస్టర్ కుక్కల కోటేశ్వరరావు మరియు కంచర్ల బాబు తమ వంతు సహాయంగా వికలాంగులకు, వితంతువులకు, వృద్ధులకు 30 దుప్పట్లు వరకు ఇవ్వాలని నిర్ణయించుకొని ఒక మంచి ఆలోచనతో ఈ ప్రార్థన కూడిక ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా సర్పంచ్ ఉమ్మినేని బాబు, కోఆప్షన్ నెంబర్ కళ్యాణపు నాగేశ్వరరావు చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేయడం జరిగినది. ఇంతటి మంచి కార్యక్రమాన్ని చేపట్టిన వారికి గ్రామ ప్రజలు వికలాంగులు, వృద్ధులు, వితంతువులు వారి కుటుంబాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సత్యసాయి సేవా సమితి వారి సేవలను వినియోగించుకోగలరు



ఎర్రుపాలెం జనవరి 5 ప్రజా పాలన ప్రతినిధి: ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామంలో మంగళవారం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం నందు హుండీ ను లెక్కించటానికి వచ్చిన సేవకులు మధిర సత్యసాయి సేవాసమితి సాయిరామ్ (సీతారామయ్య) ద్వారా మధిర పరిసర దేవాలయములలో, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రములలో హుండీల లెక్కింపు, అన్నదాన కారిక్రమములకు, మధిర, ఖమ్మం,పరిసర గ్రామములనుండి వచ్చి, సేవకులు వారి ఉచిత సేవలో అందిస్తున్నామని నిర్వాహకులు తెలియజేశారు. ఏ దేవాలయం కమిటీ వారు ఎవరైనా వారి సేవలు కావాలంటే అయ్యప్ప ఇన్కమ్ సేల్స్ టాక్స్ ఆఫీస్ థియేటర్స్ వెనుక, కొద్దీ రోజులు ముందుగా మధిర వారిని పిలవ వలసిందిగా వారు తెలియజేశారు.

## మండలం లో రైతు బంధు సంబరాలు



ఎర్రుపాలెం జనవరి 5 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని ఈనెల 10వ తారీఖు వరకు రైతుబంధు సంబరాలు ఉంటాయని మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు పంబి సాంబశివరావు పేర్కొన్నారు. అనంతరం పంబి సాంబశివరావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతుబంధు పథకం ద్వారా రైతుల కళ్లలో ఆనందం నింపారని, అందుకుగాను రైతు సోదరులు అందరూ కెసిఆర్ కు రుణపడి ఉంటారని అన్నారు. అనంతరం ఈ నెల పదవ తారీఖున బోనకల్ అడ్డరోడ్డు నుండి జమలాపురం వరకు టాక్టర్ ర్యాలీ ఉంటుందని, కావున టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఈ ట్రాక్టర్ ర్యాలీ లో పాల్గొని విజయవంతం చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎన్నం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్కు సునీల్ జాఖర్ షాక్..!

(మొదటి పేజీ తరువాయి)

లేకుండా మోదీ వెళ్లేలా చూడాల్సింది. ప్రజాస్వామ్యం గొప్పతనమే అది" అని పంజాబ్ కాంగ్రెస్ విభాగం మాజీ అధ్యక్షుడు జాఖర్ ఒక ట్వీట్లో పేర్కొన్నారు.

ఇది కుట్రేనన్న బీజేపీ, హాని జరగలేదన్న సీఎం

కాగా, భద్రతా లోపం కారణంగానే ప్రధాని 20 నిమిషాల పాటు కాన్వాయ్లోనే ఉండిపోయారని, చివరకు వెనుదిరిగారని బీజేపీ అగ్రనేతలంతా మూకుమ్మడిగా విమర్శలు గుప్పించారు. ఇది కుట్రేనని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి, పంజాబ్ బీజేపీ ఇన్చార్జి గజేంద్ర సింగ్ షెకావత్ మండిపడ్డారు. జూనియర్ అధికారులను సస్పెండ్ చేసినంత మాత్రాన సమస్య పరిష్కారం కాదని అన్నారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర హెూం శాఖ నివేదక కూడా కోరింది. కాగా, ప్రధానికి ఎలాంటి హానీ జరగలేదని, ఆయన వెనక్కి వెళ్లిపోవడం మాత్రం దురదృష్టకరమని పంజాబ్ ముఖ్యమంత్రి చరణ్జిత్ సింగ్ చన్నీ అన్నారు. దర్యాప్తునకు సిద్ధమేనన్నారు. పంజాబ్కు ప్రధాని రావాలని, ఎలాంటి భద్రతా సమస్య లేదని పేర్కొన్నారు.

## తెలంగాణలో భారీగా పెరిగిన కరోనా కేసులు

(మొదటి పేజీ తరువాయి)

గత 24 గంటల్లో రాష్ట్రంలో ఒక్క ఒమిక్రాన్ కేసు కూడా నమోదుకాలేదు. ఎట్ రిస్క్ దేశాల నుంచి రాజీవ్ గాంధీ విమానాశ్రయానికి వచ్చిన 207 మందికి టెస్టులు నిర్వహించగా 18 మందికి పాజిటివ్?గా తేలింది. అధికారులు వారి శాంపిల్స్ ను జీనోమ్ సీక్వెన్సింగ్ కోసం పంపారు.

## తమిళనాడులో నేటి నుంచి నైట్ కర్ఫ్యూ

(మొదటి పేజీ తరువాయి)

కరోనా పిల్లలపై కూడా ప్రభావం చూపే అవకాశముండటంతో ఒకటి నుంచి 9వ తరగతి విద్యార్థులకు కేవలం ఆన్లైన్ క్లాసులు నిర్వహించాలని, 10, 12 తరగతుల వారికి మాత్రమే ప్రత్యక్ష తరగతులు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పండుగల సీజన్లో వైరస్ వ్యాప్తి పెరిగే అవకాశముండటంతో తమిళనాడు ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. పొంగల్ పండుగకు సంబంధించి ఎలాంటి కార్యక్రమాలకు అనుమతి లేదని స్పష్టం చేసింది. బస్సులు, సబర్బన్ ట్రైన్లు, మెట్రో సర్వీసులు కేవలం 50శాతం సీటింగ్ కెపాసిటీతో నడుస్తాయని ప్రకటించింది. శుక్ర, శని, ఆదివారాల్లో ప్రార్థనా మందిరాల్లోకి భక్తులను అనుమతించమని సీఎం స్టాలిన్ స్పష్టం చేశారు.


Dear Representative Ministers"Jaibheem "

"Praja Mock assembly Cabinet meeting will be held on "8 -1-22 @ 11 am to 5 pm "and "9-1-22 at SnehaTv office Vijayawada ""Please attend along with the proposed bill by u with out fail ""Opporation leaders also advised to attend d meeting """Sivabhagyarao bahujan "National convenor "Puley ambedkar Rajyadhikara samithi ( NGO)"Jaipuley. Jai Bharat

జై భీమ్

ఏపీ మాక్ అసెంబ్లీ లో "ప్రజా సమస్యల మీద మరియు బహుజనులకు ఏమిస్తే అభివృద్ధి చెందుతారు "
అనే విషయాల మీద చర్చించటానికి ఆయా శాఖలకు రిప్రజెంటేటివ్ మినిస్టర్ గా పని చేయటానికి
ఈ దిగువ తెలిపిన వారు ప్రస్తుతానికి అంగీకారం తెలియపరిచారు
18 Prof. Kedham .Thyagaraju
ప్రతిపక్ష నాయకుడిగా
4 . మాక్ అసెంబ్లీ లో వివిధ మంత్రిత్వ శాఖలకు రిప్రజెంటేటివ్ మంత్రిగా లేక ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరించడానికి ఇష్టమైనవారు తెలియపరచగలరు.

**శివ భాగ్య రావు బహుజన నేషనల్ కన్వీనర్**
**పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి**
**జై పూలే జై భారత్**

జై భీమ్

ఏపీ మాక్ అసెంబ్లీ లో "ప్రజా సమస్యల మీద మరియు బహుజనులకు ఏమిస్తే అభివృద్ధి చెందుతారు "
అనే విషయాల మీద చర్చించటానికి ఆయా శాఖలకు రిప్రజెంటేటివ్ మినిస్టర్ గా పని చేయటానికి ఈ దిగువ తెలిపిన వారు ప్రస్తుతానికి అంగీకారం తెలియపరిచారు
19 Poosala Ravi
ప్రతిపక్ష నాయకుడిగా
4 . మాక్ అసెంబ్లీ లో వివిధ మంత్రిత్వ శాఖలకు రిప్రజెంటేటివ్ మంత్రిగా లేక ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరించడానికి ఇష్టమైనవారు తెలియపరచగలరు.

**శివ భాగ్య రావు బహుజన నేషనల్ కన్వీనర్**
**పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి**
**జై పూలే జై భారత్**


## టిఆర్ఎస్ నాయకుడు ముఖేష్ కన్నా ఆధ్వర్యంలో నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ

జగిత్యాల, జనవరి 05 ( ప్రజాపాలన ప్రతినిధి): పట్టణ మున్సిపల్ టౌన్ హాల్ నైట్ షెల్టర్ లో పట్టణ నిరాశ్రయుల ఆశ్రమ కేంద్రంలో బుధవారం టిఆర్ఎస్ నాయకుడు ముఖేష్ కన్నా ఆధ్వర్యంలో నిరాశ్రయులకు, వృద్ధులకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ భోగ. శ్రావణి -ప్రవీణ్, దుప్పట్లు పంపిణీ చేసినారు.

## ఉప్పల్ డిఎస్ఎల్ మాల్లో డిస్కౌంట్ మేళా



మేడిపల్లి, జనవరి 5 (ప్రజాపాలన ప్రతినిధి) ఉప్పల్లో అత్యాధునిక హంగులు, విశాలమైన స్థలంలో అన్ని రకాల సౌకర్యాలతో కూడిన వస్తు, ఆహార, వినోద సముదాయం డిఎస్ఎల్ వర్చ్యూ మాల్. హైదరాబాద్ తూర్పు గడపగా పిలవబడే ఉప్పల్ పరిసర ప్రాంతాల పరిధిలో ప్రజలకు అందుబాటు ధరల్లో, అత్యంత నాణ్యమైన వస్తువులు, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు అందిస్తోంది. ప్రజలకు ఇష్టమైన షాపింగ్ వేదిక సుమారు 3.6 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. లైఫ్‌స్టైల్, మ్యాక్స్, పాంటలూన్స్, ట్రెండ్స్, హోమ్ సెంటర్, హామ్లీస్, యుఎస్ పోలో, సినీపోలిస్ (1250 సీటింగ్‌తో 6 స్క్రీన్‌లు) మరియు మరెన్నో ప్రసిద్ధ బ్రాండ్‌లకు నిలయంగా ఉంది డిఎస్ఎల్ వర్చ్యూ మాల్. ఇక్కడ కొత్తగా ఏర్పాటు చేసిన ఫుడ్ కోర్టులో అంతర్జాతీయ, జాతీయ ఫేమస్ వంటకాలన్నీ ఒకే దగ్గర లభిస్తాయి. అందులో భాగంగా అత్యంత రుచికరమైన వివిధ రకాల వంటకాలను కలిగివున్న ఖాన్ సాబ్ చే ప్రారంభించబడింది. ఇక్కడ నోరూరించే కబాబ్‌లు, గుమగుమలాడే హైదరాబాదు ఫేమస్ రకరకాల బిర్యానీలను అందిస్తోంది. నాన్ వెజ్, వెజ్ రకాల వంటలకు పెట్టింది పేరుగా రూపకల్పన జరిగింది. ముర్గ్ రేష్మి తడ్కా, మలై పనీర్ టిక్కా, తవా మటన్ బిర్యానీ, ముర్గ్ టిక్కా బిర్యానీ ఆహారం కోర్టులో బర్గర్ కింగ్, టాకో బెల్ లతో పాటు కేఎఫ్ సి, ఎంసి డోనాల్డ్స్, పిజ్జా హట్ వంటి వివిధ ప్రసిద్ధ సంస్థల రెడీమేడ్ ఆహార పదార్థాలు కూడా ఉన్నాయి. డిఎస్ఎల్ వర్చ్యూ మాల్లో ప్రస్తుతం చాలా బ్రాండ్‌ల నుండి 50% డిస్కౌంట్ దమాఖా కలిగివుంది. అందర్నీ ఆకర్షిస్తోంది.

## నర్సరీలో వర్కర్ గా విత్తనాలు నాటిన గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతిరావు



బోనకల్, జనవరి 5 ప్రజా పాలన ప్రతినిధి: బోనకల్ మండలం అల్లపాడు గ్రామ పంచాయతీ లో 2022 సంవత్సరానికి గాను గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతిరావు ఆధ్వర్యంలో నర్సరీలో బ్యాగ్ ఫీలింగ్ చేసి గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా పూలు, పండ్లు విత్తనాలు నాటినారు. ప్రజలకు ఉపయేగ పడే విదమైన మొక్కలు పెంచేందు కు ముందు జాగ్రత్త చర్యలు తిసుకునే విధంగా నర్సరీని ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు ప్రతి ఇంట్లో పూలు, పండ్ల మొక్కలు నటించాలనే ఉద్దేశంతో నర్సరీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి పరశురామ్, పంచాయతీ సిబ్బంది నాగరాజు, వాచర్ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను విడుదల చేయాలి



ఇబ్రహీంపట్నం జనవరి తేది 5 ప్రజా పాలన ప్రతినిధి :భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నంబిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ అక్రమ అరెస్టును నిరసిస్తూ బేషరతుగా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తు అలాగే %+ూ%317 ను సవరణలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బీజేపి అధ్యక్షులు బూడిద నర్సింహారెడ్డి దండే శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం రోడ్ల పైన స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించా%శీ%. మరియు రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ గారిని జైలు నుండి విడుదల చేయాలని మరియు జీవో నెంబర్ 317 ను సవరణ చేయాలిని కోరడంజరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ముత్యాలు భాస్కర్, కిసాన్ మోర్చా జాతీయ నాయకులు నల్ల బోల్ భోజిరెడ్డి,తల్లా వెంకటేష్, కిసాన్ మోర్చ్ జిల్లా అధ్యక్షులు జక్క రవీందర్ రెడ్డి, అసెంబీ కన్వీనర్ నాయిని సత్యనారాయణ శ్రీకాంత్, , ఏన్ను యాదగిరి రెడ్డి,శేఖర్ రెడ్డి,క్రిష్ణ,శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## పుల్లయ్యకు నివాళులు అర్పించిన కేతినేని హరీష్, కూచిపూడి వెంకటేశ్వరరావు..



తల్లాడ, జనవరి 5 (ప్రజాపాలన న్యూస్ ): తల్లాడ కు చెందిన తెలుగుదేశం ఎన్టీఆర్ వీరాభిమాని చిన్నంశెట్టి పుల్లయ్య(72) బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేని హరిష్ చంద్ర, తల్లాడ మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వర రావు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటినుండి పుల్లయ్య అంకితభావంతో పనిచేశారని గుర్తు చేశారు. తుది శ్వాస వరకు పార్టీకి విధేయుడు ఉన్నారని ఆయన సేవలను కొనియాడారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో తెలుగుదేశం పార్టీ నాయకులు సరికొండ శ్రీనివాసరాజు ,దగ్గుల శ్రీనివాసరెడ్డి, సురేష, దుగ్గినేని వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# ప్రజాపాలన మరియు స్నేహ టీవీ స్టాఫ్ రిపోర్టర్ మున్నూరు కాపు బిడ్డ పసుపులేటి నాగేంద్రశ్రీనివాస్ కు ఘన సన్మానం



మధిర జనవరి 5 ప్రజా పాలన ప్రతినిధి :మధిర అ నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కన్వీనర్ ఆ ళ్ల కృష్ణ తన ఇంటిలోఈ రోజున న సీనియర్ జర్నలిస్టు అయిన పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస్ ను మధిర నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం సభ్యులందరూ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో లో మున్నూరు కాపు కన్వీనర్ మరియు మున్నూరు కాపు సభ్యులు మాట్లాడుతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తూ అలాగే నాగేంద్ర శ్రీనివాస్ ఎన్నో పదవులు అలంకరించి ముందు ముందు మున్నూరు కాపు సంఘానికి ఎంతో తోడ్పడాలని ఆదర్శంగా తీసుకొని మన కాపు సభ్యులందరూ అన్ని రంగాల్లో రాణించాలని అన్ని కులాలకు ఆదర్శంగా నిలవాలని కోరుకుంటూ తెలియజేశారు అలాగే జిల్లా మున్నూరు కాపు సభ్యులు సీనియర్ నాయకులు టిఆర్ఎస్ , గాయత్రి రవిచంద్ర, ఖమ్మం జిల్లా మున్నూరు కాపు సంఘం ఆకుల గాంధీ శెట్టి రంగారావు, మారిశెట్టి వెంకటేశ్వరరావు, డీఎస్పీ నరసయ్య, పగడాల మంజుల, పారా నాగేశ్వరరావు, ఆర్ జె సి కృష్ణ, మధిర మున్నూరు కాపు బిడ్డ పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు జిల్లా కాపు సంఘం సభ్యులు ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీనివాస రావు పత్రికా రంగంలో కాకుండా సేవా కార్యక్రమం లో చిరు వ్యాపార సంఘం గా పేదల అభిమానం పొందిన వ్యక్తిని కులమతాలకు అన్ని వర్గాల ప్రజలతో సంబంధాలు ఉన్న వ్యక్తిని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అభినందనలు తెలిపిన వారు మధిర టౌన్ మున్నూరు కాపు సభ్యులు రంగిశెట్టి కోటేశ్వరరావు, సూరం శెట్టి నాగభూషణం, సూరం శెట్టి కిషోర్, తిరువీధుల వెంకటేశ్వర్లు, సాంబ, వెన్నం కోటేశ్వరరావు, రాఘవరావు, బుస్సా కోటేశ్వరరావు, లాయర్ సుబ్రహ్మణ్యం, జింకల రమేష్, వాసంశెట్టి కోటేశ్వరరావు, మేడిశెట్టి లీలావతి, ఎర్ర నాగేశ్వరరావు, ఓంకార్, నీలం వెంకటేశ్వర్లు, ఆవుల కిరణ్, ఆవుల శ్రీను,సిద్ది నేని గూడెం సర్పంచ్ చిట్టి బాబు , దనీ శెట్టి శ్రీనివాసరావు, రావూరి కృష్ణ ప్రసాద్, నడన్ వెంకటేశ్వరరావు, కొలగని శ్రీనివాసరావు , దనిసెట్టి. భాస్కరరావు, మతే.నాగేశ్వరరావు, కృష్ణపు.నాగరాజు,సాఖమూడి.రంగారావు రమిశెట్టి.నాగేశ్వరరావు తోట.సాయి కాసిన.నాగభూషణం తోట. వెంకటేశ్వరావు తదితరులు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

## జిల్లాలో ఎన్నికల ఓటర్ల తుది జాబితా ప్రచురణ

**–జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భారతి హోళికేరి**



మంచిర్యాల బ్యూరో, జనవరి 5, ప్రజాపాలన :భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం – 2022. కార్యక్రమంలో భాగంగా తుది జాబితాను ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారుల ద్వారా ప్రచురించడం జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భారతి హోళికేరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 1, 2021 నుండి నవంబర్ 30, 2021 వరకు సవరణ కార్యక్రమం చేపట్టి, జనవరి 1, 2022 నాటికి 18 సం?ల వయస్సు నిండిన పౌరులను ఓటర్లుగా నమోదు చేయడం జరిగిందని, తుది జాబితాను జిల్లా వ్యాప్తంగా చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల నియోజకవ ర్గాలలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రచురించడం జరిగిందని తెలిపారు. 002–చెన్నూర్ (ఎస్.సి.) అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 88 వేల 281 మంది పురుషులు, 87 వేల 353 మంది స్త్రీలు, 7 మంది ఇతరులు, 135 మంది సర్వీస్ ఓటర్లు, 003–బెల్లంపల్లి (ఎస్.సి.) లో 81 వేల 276 మంది పురుషులు, 80 వేల 758 మంది స్త్రీలు, 17 మంది ఇతరులు, 154 మంది సర్వీస్ ఓటర్లు, 004–మంచిర్యాల లో 1 లక్షా 28 వేల 355 మంది పురుషులు, 1 లక్షా 27 వేల 780 మంది స్త్రీలు, 22 మంది ఇతరులు, 316 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని, మొత్తంగా 5 లక్షల 93 వేల 849 మంది సాధారణ ఓటర్లు, 605 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. తేది: 01-11-2021 నాటికి ఓటర్ల జాబితా ముసాయిదా ప్రకారం 5 లక్షల 91 వేల 501 మంది సాధారణ ఓటర్లుగా నమోదై ఉన్నారని, తుది జాబితా వరకు 6 వేల మంది ఓటర్లను నూతనంగా జాబితాలో చేర్చడం జరిగిందని, 3 వేల 202 మంది ఓటర్లను జాబితా నుండి తొలగించడం జరిగిందని, జాబితాలో 29 మంది ప్రవాస భారత ఓటర్లుగా నమోదయ్యారని తెలిపారు. తేది : 01-01-2022 నాటికి 18 సం?ల వయస్సు నిండిన వారు నిర్ణీత ఫారం–6 ద్వారా బూత్ స్థాయి అధికారి, తహశిల్దార్ కార్యాలయము, రాజస్వ మండల అధికారి కార్యాలయాలలో దరఖాస్తు చేసుకోవచ్చని, ఆన్లైన్లో www.ceotelangana.nic.in, www.nvsp.nic.in వెబ్సైట్, ఓటర్ హెల్పైన్ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## బహుమతులు పంపిణీచేసిన జడ్పీటీసీ దిరిశాల ప్రమీల..



తల్లాడ, జనవరి 5 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని కుర్నవల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు తల్లాడ జడ్పీటీసీ సభ్యురాలు దిరిశాల ప్రమీల బుధవారం బహుమతులను పంపిణీ చేశారు. రైతుబంధు సంబరాల్లో భాగంగా విద్యార్థులకు ముగ్గులు, వకృత్వ తదితర పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి జడ్పిటిసి ప్రమీల చేతులమీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ప్రముఖ ప్రవాస భారతీయులు గోటిక భవాని, జడ్పీటీసీ ప్రమీల అందించిన ఆర్థిక సాయంతో ఈ బహుమతులు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అయిలూరి లక్ష్మి, ఉప సర్పంచ్ పోతరాజు వెంకటయ్య, టిఆర్ఎస్ పార్టీ జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు, నాయకులు ఐలూరి శివారెడ్డి, నాగార్జున రెడ్డి, రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాణహిత పుష్కరాలకు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 06 (ప్రజాపాలన) : జిల్లాలోని తుమ్మిడి హెట్టి లో గల ప్రాణహిత నది పరివాహక ప్రాంతంలో ఏప్రిల్ 13 నుండి 24వ తేదీ వరకు నిర్వహించ తలపెట్టిన పుష్కరాలలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, జిల్లా ఎస్పి (అడ్మిన్) వైవిఎస్ సుదీంద్ర,లతో కలిసి జిల్లా శాఖల అధికారులతో ప్రాణహిత పుష్కరాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈసారి నిర్వహించనున్న పుష్కరాలకు గతంలో కంటే అధికంగా భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఈ మేరకు జిల్లాలోని ప్రభుత్వ శాఖలకు కేటాయించిన పనుల లక్ష్యాలను నిర్దేశించే గడువులోగా పూర్తి చేసిసిద్ధంగా ఉండాలని తెలిపారు. పుష్కర ఘాట్లు, రహదారులతో పాటు గాట్లకు అనుసంధానమయ్యే రోడ్ల మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలని, వచ్చే భక్తులకు త్రాగు నీరు, మూత్ర శాలలు,మరుగుదొడ్లు, మహిళలు దుస్తులు మార్చుకోవడానికితాత్కాలిక గదులు, చల్లటి నీడ కోసము పందిళ్ళు, పిండ ప్రధానం కోసం ప్రత్యేక షెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. వీధి దీపాలు, విద్యుత్ సరఫరా సౌకర్యం, భక్తులకు దారి తెలిసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులను ఉంచాలన్నారు. కోవిడ్ నియంత్రణా దిశగా మాస్కు ధరించి, భౌతిక దూరం పాటిస్తూ, నిబంధనలు పాటించే ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఘాట్ నందు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సురేష్,మండలాల తహసీల్దార్లు,తదితరులు పాల్గొన్నారు.

## సి డి సి చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన లీలా ప్రసాద్‌ను పలువురు నాయకులు అభినందించారు..



పాలేరు జనవరి 5 ప్రజాపాలన ప్రతినిధి రాజేశ్వరపురంలోని మధు కాన్ షుగర్ ఫ్యాక్టరీ పరిధిలోని చెరకు అభివృద్ధి మండలి చైర్మన్ గా నెల్లూరి లీలాప్రసాద్ నియమితులు కావడం పట్ల పలువురు రైతులు హర్షం వ్యక్తం చేశారు గతంలో సి డి సి చైర్మన్ గా చేసిన అనుభవంతో రైతులకు కష్టాలను తెలుసుకుని రైతులకు అనుగుణంగా పని చేస్తారని పలువురు రైతులు విశ్వాసం వ్యక్తం చేశారు పేర్కొన్నారు. అభినందన కార్యక్రమంలో నాయకులు చాగంటి మధుసూదన్ రావు, గంజి కుంట్ల వెంకన్న, చింతనిప్పు సైదులు, నల్లమల్ల వెంకటేశ్వరరావు, కోదాటి శ్రీనివాసరావు, పాల్గొన్నారు

## నవీన్ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న పువ్వాళ్ళ దుర్గాప్రసాద్..



పాలేరు జనవరి 5 ప్రజాపాలన ప్రతినిధి నేలకొండపల్లి మండలంలోని కోరట్లగూడెం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు గడిపల్లి నవీన్ ఇటీవల రోడ్డు ప్రమాదనికి గురై మమత హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నవీన్ నీ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల నాగేశ్వరావు గారు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ హుస్సేన్ గారు రు పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చుల కూరి నాగరాజు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన ప్రధాన కార్యదర్శి నాయకులు అంజని నెలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులుమా ర్తి కోటి భూక్య సంతోష్ నాయక్


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 06, జనవరి 2022

## అవధులు దాటిన అసత్య ప్రచారం


యు.పి.లో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. ప్రధాని మోడీ దాదాపు ప్రతీ రోజూ రాష్ట్రం లోనే తిరుగుతున్నారు. ఆ కార్యక్రమం ఏదైనప్పటికీ, స్టేజి మీద కనపడేది మోడీ ఒక్కరే. ఎత్తైన వేదిక మీద లేజర్ కిరణాల మెరుపుల మధ్య మోడీ దర్శనమిస్తూ ఒకసారి సర్వాంగసుందరంగా కనిపించే కాశీ దేవాలయాన్ని చూపించడం, మరోసారి డ్వాక్రా మహిళలకు నగదు బదిలీ ప్రకటించడం, ఇంకోసారి మరో పథకాన్ని ప్రకటించడం చేస్తున్నారు. ఇక ప్రతిపక్షాల మీద విషాన్ని చిమ్మడం ఆయన ప్రసంగాల్లో తప్పనిసరిగా ఉంటుంది. ముఖ్యంగా అఖిలేష్ యాదవ్ మీద, ఆ తర్వాత ముస్లింల మీద దాడి ఉంటుంది. ఐతే అలా ప్రకటించిన కానుకల్లో వాస్తవంగా తమకు ఒరిగేది ఏముందోనని ప్రజలు వెతుక్కుంటున్నారు. వారికి అందులో దక్కేదేమీ కానరావడం లేదు. డిసెంబరు 21న ప్రయాగ్‌రాజ్ సభకు రాష్ట్రం లోని పలు జిల్లాల నుండి మహిళలను బస్సుల్లో తరలించారు. తమను బలవంతంగా బస్సులెక్కించారని, గంటల తరబడి చలిలో తిండీ తిప్పలూ లేకుండా ప్రయాణం చేసి వచ్చామని, గతుకుల రోడ్ల మీద ప్రయాణంతో ఒళ్ళంతా హూనం అయిపోయిందని వారు టివి రిపోర్టర్ల ముందు వాపోయారు. మోడీ ఒక ఐంద్రజాలికుడిలా స్టేజి మీదకి వచ్చి ఒక బటన్ నొక్కగానే వారి ఖాతాల్లోకి డబ్బు జమ అయిపోయింది. ఐదేళ్ళ యోగి పాలనలో వారి జీవితాలే మారిపోయాయని మోడీ ప్రకటించారు. మహిళలకు, వారి కుమార్తెలకు అందే సహాయంతో వారంతా వ్యాపారవేత్తలు కానున్నారని ప్రకటించారు. ఇంతకీ వారి ఖాతాల్లో జమ అయింది రు.20 కోట్లు. అది లక్షమంది లబ్ధిదారులకు లభించనుంది. ఆ పథకం పేరు "ముఖ్యమంత్రి కన్యాకుమారి సుమంగళ యోజన". ఆరు వాయిదాల్లో వారి ఖాతాల్లో రు.15,000 చొప్పున జమ అవుతాయి. పుట్టిన దగ్గర నుండి డిప్లొమా కోర్సు పూర్తి చేసేవరకూ అయ్యే ఖర్చు భరిస్తామని చెప్పి ఆ పథకాన్ని ప్రారంభించారు. అది 2019లో మొదలైంది. రాష్ట్రంలో ఆ పథకానికి అర్హులు దాదాపు 5 కోట్ల మంది బాలికలు ఉంటారు. వారి సంఖ్య ప్రతీ ఏడూ పెరుగుతుంది కూడా. కాని దానికి బడ్జెట్‌లో కేటాయించింది కేవలం రూ. 1200 కోట్లు. ఆ పథకం వలన ఇప్పటిదాకా లబ్ధి పొందినది 5 లక్షల 85 వేల మంది మాత్రమే. మూడు లక్షల రూపాయల వార్షికాదాయం దాటి వుంటే ఆ కుటుంబం లోని బాలికలకు అర్హత లేదని, ఇద్దరికి మించి పిల్లలు గనుక ఉంటే అటువంటి కుటుంబాలకూ పథకం వర్తించదని, ఇలా రకరకాల ఆంక్షలతో ఆ పథకం పరిధిని కుదించారు. మెజారిటీ పేద, దళిత, ముస్లిం కుటుంబాల బాలికలు ఈ పథకం పరిధికి దూరంగా ఉండిపోతున్నారు. ఇప్పుడు ఎకాయెకిన ఓ లక్షమందికి తలా రూ. 2000 చొప్పున జమ చేసి చేతులు దులుపుకున్నారు. ఇంకో బటన్ నొక్కి రూ. 1000 కోట్లు 5,58,700 డాక్రా గ్రూపుల ఖాతాల్లో జమ చేశారు మోడీ. ఒక్కో గ్రూపుకి రూ. 17,000 చొప్పున జమ అయింది. ఆ సొమ్ముతో ఆ గ్రూపు లోని మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ కల్పిస్తారు. చితికిపోయిన ఆర్థిక పరిస్థితుల్లో ఉన్న మహిళలకు కావలసినది ఆర్థిక తోడ్పాటు. చాలా చిన్న రాష్ట్రాలతో పోల్చుకున్నా యు.పి.లో ఉన్న డ్వాక్రా గ్రూపుల సంఖ్య చాలా తక్కువ. గతంలో ఇచ్చిన రుణాలను సైతం చెల్లించలేక వాటిలో చాలావరకు మూతబడ్డాయి. మహిళలంతా మైక్రో ఫైనాన్సు రుణాల ఉచ్చుల్లో ఇరుక్కుని వున్నారు. ఆ సంస్థలు తమ బకాయిలను వసూలు చేసుకోడానికి ఎటువంటి నిర్బంధ పద్ధతులను అనుసరిస్తాయో అందరికీ తెలిసినదే. ఇప్పుడు రాష్ట్రం అంతటా డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేసి వారికి అతి తక్కువ వడ్డీతో గాని వడ్డీ లేకుండా గాని రుణాలను అందించాలి. అప్పుడే కొంతైనా ఊరట లభిస్తుంది. కాని ఆ సభలో ప్రకటించినది ఎందుకు ఉపయోగపడుతుంది ?రెండో బటన్ నొక్కాక, మోడీ "బేటీ పఢావో, బేటీ బచావో" కార్యక్రమం యు.పి.లో విజయవంతంగా అమలు జరిగిందని, బిజెపి పాలనలో మహిళలంతా చాలా ఆనందంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. కాని యు.పి. కి సంబంధించిన చేదు నిజం ఏమంటే శిశు జననాలలో లింగ నిష్పత్తి 1000 మంది మగపిల్లలకు 902 మంది ఆడపిల్లలు ఉన్నారు. 2011లో ఇది 1000:899 ఉంది. ఏం మారింది? నిజానికి 21 జిల్లాల్లో ఇది 1000:850 గా ఇప్పుడు ఉంది. కరోనా తర్వాత తిరిగి స్కూళ్ళు తెరిచిన అనంతరం 54 శాతం మంది ఆడపిల్లలు పాఠశాలలకు పోవడం మానుకున్నారు. ఇది టైమ్స్ ఆఫ్ ఇండియా సర్వేలో వెల్లడైంది. కరోనా కాలంలో చదువులు దెబ్బ తినకుండా యు.పి. ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్ ఫోన్లు వంటివి పేద పిల్లలకు అందుబాటు లోకి తీసుకురాలేదు. మధ్యాహ్న భోజనానికి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయలేదు. యు.పి.లో బాల్య వివాహాలు వేగంగా పెరిగాయని నివేదికలు వెల్లడిస్తున్నాయి. 2013తో పోల్చితే 2020లో దళిత మహిళలపై అత్యాచారాలు 43 శాతం పెరిగాయని జాతీయ క్రైం రిపోర్టు బ్యూరో నివేదిక వెల్లడి చేసింది. ప్రధాని పర్యటనకు ముందరి నెలలోనే యు.పి.లో 9 ఉదంతాలు ఉన్నాయి. హత్రాస్ లో 2020లో వాల్మీకి కులానికి చెందిన ఒక మహిళను నలుగురు అగ్రవర్ణ యువకులు అత్యాచారం చేసి చంపేసిన వైనం దేశమంతటా వెలుగులోకి వచ్చింది. కాని యు.పి. ముఖ్యమంత్రి అటువంటిదేమీ జరగనేలేదని బుకాయించారు. ఆ మహిళ మృతదేహాన్ని బలవంతంగా కుటుంబం నుండి స్వాధీనం చేసుకుని అర్ధరాత్రి పోలీసులతో తగులబెట్టించారు. ఇప్పటికీ ఆ కేసు నత్త నడకతో సాగుతోంది. కాని ప్రధాని తన ప్రసంగంలో ఎక్కడా అత్యాచార బాధితుల పట్ల సానుభూతిని కాని, విచారాన్ని కాని వ్యక్తం చేయనేలేదు. పైగా గర్భిణీ స్త్రీల సంక్షేమం పట్ల ప్రభుత్వం చాలా చర్యలు తీసుకుందని గొప్పలు చెప్పారు. వాస్తవం వేరేగా ఉంది. యు.పి లో లక్ష ప్రసవాలకు 197 మంది మహిళలు మరణిస్తున్నారు. దేశంలోనే అత్యధికంగా ప్రసూతి మరణాలు సంభవిస్తున్న రాష్ట్రాల్లో యు.పి. ఒకటి. కేవలం 67 శాతం ప్రసవాలు మాత్రమే ఆస్పత్రుల్లో జరుగుతున్నాయి. అదే కేరళలో 99 శాతం ప్రసవాలు ఆస్పత్రుల్లో జరుగుతున్నాయి. పుట్టిన ప్రతీ 10,000 మంది శిశువుల్లో ఏడాదిలోపు మరణిస్తున్న వారి సంఖ్య యు.పి.లో 47. అదే కేరళలో 7.ఇక వంట గ్యాస్ పథకం 'ఉజ్వల', మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా, వీటి గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. మోడీ ప్రసంగంలో వల్లించిన లెక్కలకు వాస్తవానికి తేడా కోట్లలోనే ఉంది. రెండున్నర కోట్ల మరుగుదొడ్లు నిర్మించినట్టు మోడీ ప్రకటించారు. కాని కట్టినవి ఒకటిన్నర కోట్లకన్నా తక్కువే. వాటిలోనూ వాడకానికి పనికిరానివి చాలా ఉన్నాయి. ఒక గ్రామం బహిరంగ మల విసర్జన పద్ధతి నుండి విముక్తి (ఒ.డి.ఎఫ్) చెందిందని ప్రకటించాలంటే దానికి ముందు అక్కడ సర్వే జరగాలి. కాని యు.పి లో 97,000 గ్రామాలు ఒడిఎఫ్ గ్రామాలుగా ప్రకటించగా, వాటిలో 33,000 గ్రామాల్లోనే సర్వేలు జరిగాయి. ఉదాహరణకి, సెమ్రా అనే ఒక గ్రామంలో సర్వే ప్రకారం 366 ఇళ్ళకు మరుగుదొడ్లు నిర్మించాల్సి వుండగా 264 మాత్రమే నిర్మించారు. నిజానికి ఇంకో 300 ఇళ్ళను సర్వే నుండి మినహాయించారు. కాని ఆ గ్రామం ఒ.డి.ఎఫ్ గా ప్రకటించారు.తమ వాస్తవ జీవితాల్లోని అవస్థలను, మోడీ ప్రసంగాల్లో వినవస్తున్న అవాస్తవాలను పోల్చి చూసుకుంటున్న యు.పి. మహిళలు ఆగ్రహంతో రగిలిపోతున్నారు.

## చేనేతను చావు దెబ్బ తీసిన మోడీ



చేనేత పరిశ్రమను మోడీ ప్రభుత్వం చావు దెబ్బ తీసింది. చేనేత కార్మికులకు చెల్లించే వేతనంపై 5 శాతం జి.యస్.టి విధించింది. చేనేతకు వినియోగించే నూలుపై, నూలు అద్దకం చార్జీలపై జి.యస్.టి ని 5 శాతం నుండి 12 శాతానికి పెంచింది. ఈ విధంగా మొత్తం చేనేత పరిశ్రమపై ఇప్పటి వరకు ఉన్న జి.యస్.టి భారాన్ని ఇష్టానుసారంగా పెంచేసింది.కరోనా కారణంగా ప్రజల కొనుగోలు శక్తి పడిపోయి వస్త్ర అమ్మకాలు భారీగా పడిపోయాయి. మరో పక్క పవర్ మగ్గాల యజమానులు చేనేత రకాల వస్త్రాలను పవర్ మగ్గాలపై ఉత్పత్తి చేసి మార్కెట్లోకి భారీగా దించటంతో అంతంతమాత్రంగా ఉన్న చేనేత వస్త్రాల అమ్మకాలు మరింత పడిపోయాయి. ఈ పరిస్థితిలో చేనేత పరిశ్రమ మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. 2015లో చెన్నైలో ఆగస్టు ఏడున జాతీయ చేనేత దినోత్సవం వేడుకలో పాల్గొన్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ...చేనేత రక్షణకు, చేనేత పరిశ్రమ అభివృద్ధికి, చేనేత కార్మికుల జీవన ప్రమాణం పెంచటానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని...అందుకు అవసరమైన నిధులు కేటాయించి చేనేత పరిశ్రమకు అన్ని విధాలా సహాయం చేస్తామని వాగ్దానం చేశారు. అదేవిధంగా 2014లో వారణాసి నియోజకవర్గం నుండి పోటీ చేసిన మోడీ అక్కడి బహిరంగ సభలో ప్రసంగిస్తూ చేనేత కార్మిక నైపుణ్యాన్ని మెచ్చుకున్నారు. చేనేత పరిశ్రమ భారతీయ సాంస్కృతిక చిహ్నం అని మెచ్చుకుంటూ తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే చేనేత పరిశ్రమ ఉజ్వల భవితకు బాటలు వేస్తామని ఎన్నికల వాగ్దానం చేశారు. ఈ వాగ్దానాలన్నీ తుంగలో తొక్కి అందుకు పూర్తి విరుద్ధంగా చేనేతను సర్వనాశనం చేసే విధానాలను మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్నది. మోడీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత నిత్యావసర సరుకులు పెట్రోలు, డీజిల్‌తో సహా అన్ని సరుకుల ధరలు యాభై శాతం పైగా పెరిగాయి.చేనేతలో వినియోగించే నూలు ధరలు యాభై శాతం పైగా పెరిగాయి. ఉదాహరణకు యనభై నెంబరు నూలు ధర మోడీ అధికారంలోకి వచ్చే నాటికి 4.50 కిలోల నూలు కట్ట రూ. 1600 ఉండగా ప్రస్తుతం రూ.3000కు పెరిగింది. అదే విధంగా రంగులు, రసాయనాల ధరలు కూడా యాభై నుండి వంద శాతం వరకు పెరిగాయి. చేనేత వస్త్రాలకు గతంలో ఇచ్చే రిబేటు పతకాన్ని మోడీ ప్రభుత్వం రద్దు చేసింది. మోడీ ప్రభుత్వానికి ముందు జాతీయ చేనేత అభివృద్ధి సంస్థ ద్వారా ప్రతి చేనేత గ్రామంలో నూలు డిపోలు తెరచి చేనేత కార్మికులకు పది శాతం సబ్సిడీతో నూలు సరఫరా చేసేవారు. మోడీ ప్రభుత్వం సబ్సిడీ నూలు పథకాన్నేగాక జాతీయ చేనేత అభివృద్ధి సంస్థను సైతం రద్దు చేసింది. ఓవైపు ముడి సరుకుల ధరలు పెరగటం, మరో వైపు ప్రభుత్వం నుండి భారీగా నిధులు పొందుతున్న పవర్ మగ్గాల వస్త్రాల నుండి పోటీ తీవ్రం కావటంతో చేనేత పరిశ్రమ రోజు రోజుకు క్షీణిస్తున్నది. భారతీయ సంస్కృతి గురించి రోజూ ఉపన్యాసాలు చెప్పే ప్రధానమంత్రి మోడీ మానవ నాగరికతకే మూలమైన ప్రపంచ దేశాల మన్ననలను పొందిన చేనేత పరిశ్రమను సర్వనాశనం చేసే విధానాలను అమలు చేస్తున్నారు. స్వాతంత్ర్యం అనంతరం చేనేత పరిశ్రమను పవర్ మగ్గాల పోటీ నుండి రక్షించటం కోసం...చేనేతలో ఉపయోగించే చిలపల నూలుపై పన్ను లేకుండా పవర్ మగ్గాల రంగంలో వినియోగించే కోన్‌పై నూలు ఎక్స్చేంజ్ సుంకాన్ని విధించారు. ముడి సరుకుల రంగంలో చేనేతకు పవర్ మగ్గాల నుండి కొంత మేరకు రక్షణ కల్పించారు. అదే విధంగా చేనేత వస్త్రాల అమ్మకాలపై రిబేటు సౌకర్యం కల్పించారు. చేనేతకు అవసరమైన నూలు నిరంతర సరఫరాకు గ్యారెంటీ కల్పించటం కోసం దేశంలో ప్రతి నూలు మిల్లు చేనేతకు అవసరమైన చిలపల నూలు సరఫరా చేయాలని అప్పటి పాలకులు నిబంధన విధించారు. ఆ విధంగా చేనేతకు ముడి సరుకుల లభ్యత విషయమై గ్యారంటీ కల్పించారు. నేడు నిబంధనలను తుంగలో తొక్కి నూలు ఎగుమతులను ప్రోత్సహిస్తూ నూలు మిల్లు యజమానులకు రూ. వేల కోట్లు రాయితీలను మోడీ ప్రభుత్వం అందిస్తున్నది.ఫలితంగా చేనేత పరిశ్రమకు అవసరమైన ముడి సరుకు చిలపల నూలు లభ్యత గణనీయంగా తగ్గింది. దీంతో నూలు మిల్లుల యజమానులు నూలు ధరలను విపరీతంగా పెంచేస్తున్నారు. వీటన్నిటి కారణంగా చేనేత వస్త్రాలకు గిరాకీ తగ్గి చేనేత కార్మికులకు తగినంత పని లభించని పరిస్థితి ఏర్పడింది. సరిపడా పని దొరక్క నిత్యావసర వస్తువులు భారీగా పెరిగిన పరిస్థితిలో చేనేత కార్మికులు అర్ధాకలితో, పస్తులతో గడుపుతున్నారు. ఎంతో నైపుణ్యం కలిగిన చేనేత కార్మికుడికి రోజుకి పది గంటలు పని చేస్తే మూడు వందల రూపాయలకు మించి వేతనం లభించటం లేదు. మరో వైపు రోజూ పని దొరికే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో ఇంట్లో పని చేసుకునే చేనేత కార్మికులు ఇంటిని, భార్య పిల్లలను వదిలివేసి పట్టణాలకు పనికోసం వలసపోతున్నారు. ఇదిలా ఉండగా రాష్ట్రాన్ని పాలిస్తున్న జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చేనేత కార్మికులపై కక్ష కట్టినట్టు వ్యవహరిస్తున్నది. చేనేత సహకార సంఘాలకు గత మూడు సంవత్సరాలుగా ఇవ్వవలసిన నూలు సబ్సిడీ, రిబేటు బకాయిలు, వడ్డీ సబ్సిడీ నిధులు విడుదల చేయలేదు. దాంతో చేనేత సహకార సంఘాలు మూతపడి చేనేత కార్మికులకు ఉపాధి కల్పించలేని పరిస్థితి ఏర్పడింది. దాంతో చేనేత కార్మికులు రోడ్డున పడ్డారు. అయితే 'చేనేత కార్మికులకు సంవత్సరానికి రూ.24,000 అందిస్తున్నాం. ఇంకా సహాయం చేయాల్సిన అవసరం ఏముంది?' అని ప్రభుత్వం చెబుతున్నది. సంవత్సరానికి రూ. 24,000 అంటే నెలకు రూ.2000 వస్తుంది. ఐదుగురు సభ్యులున్న కుటుంబం రెండు ఇడ్లీ తిని, ఒక టీ తాగితే రూ. 75 అవుతుంది. నెలకు రూ. 2250 అంటే ప్రభుత్వం సంవత్సరానికి ఇచ్చే రూ. 24,000 కుటుంబానికి టిఫిన్ ఖర్చులు కూడా రావు. రెండు పూట్ల భోజనం చెయ్యాలంటే చేనేత పని చేసుకోవాలి. కాని అటు సహకార రంగంలో కాని ప్రైవేటు రంగంలో గాని చేనేత కార్మికులకు పూర్తికాలపు పని దొరకటం లేదు. ఈ రూ. 24000 సహాయం కూడా సొంత మగ్గం కింద లేక ప్రైవేటు మాస్టర్ వీవింగ్ షెడ్డులలో నేత నేస్తున్న చేనేత కార్మికులకు ఇవ్వటం లేదు. రాష్ట్రంలో సొంత మగ్గం కలిగిన చేనేత కార్మికుల కంటే మాస్టర్ వీవర్స్ షెడ్డులలో పని చేస్తున్న చేనేత కార్మికుల సంఖ్య అధికంగా ఉన్నది.దీనికి ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం అందటం లేదు. మరో పక్క సహకార సంఘాలలో ఉత్పత్తి అయిన వస్త్రాలను మార్కెటింగ్ చేయటం కోసం ఏర్పాటు చేసిన ఆప్కో సంస్థ సహకార సంఘాల ఉత్పత్తులను అత్యంత స్వల్పంగా కొనుగోలు చేస్తూ పవర్ మగ్గాల వస్త్రాలను భారీగా కొనుగోలు చేస్తున్నది.స్కూలు పిల్లలకు ఇచ్చే యూనిఫారాలు చేనేత రంగంలోనే ఉత్పత్తి చేయాలనే నిబంధన ఉన్నప్పటికి బోగస్ సంఘాల ద్వారా పవర్ మగ్గాల వస్త్రాలు కొని చేనేత వస్త్రాలుగా ప్రభుత్వం స్వీకరిస్తున్నది.కేరళ రాష్ట్రంలో మొత్తం చేనేత కార్మికులందరిని సహకార రంగంలోకి తీసుకొచ్చారు. స్కూలు యూనిఫారాలను సహకార రంగంలో ఉత్పత్తి చేసి ప్రభుత్వాలకు సరఫరా చేస్తున్నారు. ఎనిమిది గంటల పనికి రోజుకు రూ. 600 వేతనం చెల్లిస్తున్నారు. ఇది దేశానికే ఆదర్శప్రాయంగా ఉన్నది.భారతీయ సంస్కృతి గురించి పదేపదే ఉపన్యాసాలు చెప్పే మోడీ ప్రభుత్వం ఇప్పటికైనా భారతీయ సంస్కృతికి చిహ్నమైన చేనేత రంగాన్ని రక్షించటానికి అవసరమైన చర్యలన్నిటిని తక్షణం చేపట్టాలి. జాతీయ చేనేత అభివృద్ధి సంస్థను పునరుద్ధరించి చేనేత కార్మికులందరికి సబ్సిడీ నూలు అందించాలి. రిబేటు సౌకర్యాన్ని పునరుద్ధరించి చేనేత వస్త్రాల అమ్మకాలను ప్రోత్సహించాలి. ఇందుకుగాను ప్రతి సంవత్సరం కేంద్ర బడ్జెట్‌లో రూ.5 వేల కోట్లు కేటాయించాలి.రాష్ట్రం లోని వై.ఎస్.ఆర్ ప్రభుత్వం సహకార సంఘాలకు ఇవ్వవలసిన బకాయిలన్నీ విడుదల చేయాలి. చేనేత కార్మికుల కనీస వేతన చట్టాన్ని నిత్యావసర సరుకులకు అనుగుణంగా సవరించి అమలు చెయ్యాలి. మాస్టరు షెడ్డులలో పని చేసే చేనేత కార్మికులకు కూడా రూ. 24,000 సహాయం అందించాలి. ఆప్కోను బలోపేతం చేసి సహకార సంఘ ఉత్పత్తులన్నీ కొనుగోలు చేసేందుకు ఆప్కోకు రూ. వంద కోట్లు సహాయం అందించాలి. ప్రైవేటు రంగంలో ఉండే వస్త్ర నిల్వలను కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి చేనేత కార్మికులకు పని గ్యారంటీ కల్పించాలి. ఇందుకుగాను రాష్ట్ర బడ్జెట్‌లో చేనేతకు రూ.300 కోట్లు కేటాయించాలి.

## అహింసా సమరదీప్తి 'హింద్ స్వరాజ్'




ప్రత్యక్ష యుద్ధం సృష్టించే హింసా, దౌర్జన్య, రక్తపాత ప్రతీకార కార్యాచరణను గాంధీజీ ఎన్నడూ ఆమోదించలేదు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా దేశభక్తి ప్రపూరితులైన యువ విప్లవకారులు 'ఇంక్విలాబ్ జిందాబాద్' నినాదంతో ఉరికంబాలు ఎక్కడాన్ని గాంధీ ఎన్నడూ సమర్థించలేదు. దాదాపు మూడు దశాబ్దాల స్వాతంత్ర్య సమర చరిత్రలో అహింసను ప్రగాఢంగా విశ్వసించిన గాంధీజీ బ్రిటిష్ పౌరులను, అధికార యంత్రాంగాన్ని, బ్రిటిష్ పోలీస్ వ్యవస్థను ఎన్నడూ ద్వేషించలేదు. గాంధీజీ తన జీవిత కాలంలో, అహింసా ప్రవక్తగా ఎన్నో నిందలు, ఎంతో అప్రతిష్ఠ, అపకీర్తి, అప్రియ, అభాండాలు మూటకట్టుకోవలసి వచ్చింది. అయినా ఆయన చలించలేదు. 1909 అక్టోబర్ 24న లండన్‌లో దసరా వేడుకల సందర్భంలో మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ హిందూ రాష్ట్ర నిర్మాణ ఉద్యమసారథి వినాయక దామోదర్ వీర సావార్కర్‌ను కలుసుకున్నారు. ఆయన పోరాటపంథాపై గాంధీ విభేదించటం, స్వాతంత్ర సమర చరిత్రలో కీలకమైన విషయం. 1909 నవంబరు 13 నుంచి 22 వరకు గాంధీజీ దక్షిణాఫ్రికా నేటాల్ తిరిగి వెళ్లే 'కిల్డోనన్ కేజిల్' ఓడ ప్రయాణం పది రోజులలో, ఆయన రాజకీయ నైతిక సిద్ధాంత రచన 'హింద్ స్వరాజ్' ఉద్భవించింది. హిందూ మత పవిత్ర గ్రంథం భగవద్గీత, సమున్నత ఆధ్యాత్మిక విలువలతో వెలసిన ఆ సిద్ధాంత రచన, తొలుత గుజరాతీలో వెలువడింది. 1910లో 'ఇండియన్ ఓపీనియన్' పత్రికలో దక్షిణాఫ్రికా నుంచి ప్రచురించబడి, ఆంగ్లంలో చిన్న పుస్తకంగా వచ్చింది. బ్రిటిష్ ప్రభుత్వం 1910 మార్చి 24న ఆ చిరుపొత్తాన్ని నిషేధించింది. లండన్‌లో మాతృదేశ దాస్య విముక్తి లక్ష్యంతో హింస, అరాచకత్వానికి పాల్పడుతున్న సాయుధ విప్లవకారులకు సమాధానంగా హింద్ స్వరాజ్ గాంధీజీ రాజకీయ, ఆర్థిక, నైతిక ఆలోచనలను ప్రవేశపెట్టింది. భారత స్వాతంత్ర పోరాటంలో స్వదేశంలో గాంధీజీ 'హింద్ స్వరాజ్'లో పేర్కొన్న లక్ష్యాల కార్యాచరణతో దాదాపు మూడు దశాబ్దాలు స్వరాజ్య సమరాన్ని నడిపించారు. ఒక దశలో 1922 ఫిబ్రవరి 5న ఉత్తరప్రదేశ్ గోరఖ్‌పూర్ సమీపంలోని చౌరీచౌరాలో బ్రిటిష్ ప్రభుత్వ నిరంకుశ అణచివేతలను సహాయ నిరాకరణ ఉద్యమంలో భాగంగా ఎదుర్కొంటున్న ఉద్యమకారుల సమూహంపై బ్రిటిష్ పోలీసులు ఘాతుక చర్యగా కాల్పులు జరపడంతో ఆగ్రహోద్యమకారులు చౌరీచౌరా పోలీస్‌స్టేషన్‌పై చేసిన దాడి, దహనకాండగా పరిణమించి ప్రతీకారాగ్నికి దహనమైంది. ఈ సంఘటనలో 22 మంది పోలీసులు ఆహుతికావటం గాంధీజీని నాడు విచలితుడిని చేసింది. గాంధీజీ నాయకత్వంలో సహాయ నిరాకరణోద్యమం ఉవ్వెత్తున సాగుతున్న రోజులవి. యావద్భారతావనిలో సమరయోధులు గాంధీజీ ఆదేశానుసారం ప్రతిఘటన, శాంతియుత పోరాట ఉద్యమాలతో బ్రిటిష్ ప్రభుత్వాన్ని వణికిస్తున్న సమయం అది. చౌరీచౌరా హింసాత్మక ప్రజ్వలనానికి చలించిన గాంధీజీ, అహింసా ఉద్యమ సారథ్యనేతగా, అకస్మాత్తుగా స్పందించి బ్రిటిష్ ప్రభుత్వంపై కొనసాగుతున్న సహాయ నిరాకరణోద్యమం తక్షణం నిలుపుదల చేయవలసిందిగా యావద్భారతానికి పిలుపు ఇచ్చారు.గాంధేయ అహింసా పోరాట ఆశయదీప్తిని యావత్ప్రపంచంలో హింద్ స్వరాజ్ వెలుగు రేఖలుగా ప్రసరింపజేసింది. కాని అణ్వాయుధ ప్రజ్వలనంతో 21వ శతాబ్దంలో ప్రస్తుతం భారత స్వాతంత్ర్య అమృతోత్సవ సంరంభంలో జాతిపిత గాంధీజీ కలలుగన్న సత్యం, అహింస వంటి సైద్ధాంతిక విలువలు మసకబారుతున్నాయో లేదో కాలమే నిర్ణయిస్తుంది. హింద్ స్వరాజ్ మహాత్ముని ఆశయదీప్తిని ఆచరణాత్మకంగా అహింసా వెలుగును ప్రసరింపజేసిన మహోన్నత సిద్ధాంత చరిత్రగా గుర్తింపు పొందింది.

## అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ మహేశ్వరి కృపసాగర్ ముదిరాజ్



మేడిపల్లి, జనవరి 5 (ప్రజాపాలన ప్రతినిధి) బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 22 వ డివిజన్ నవోదయ కాలనీలో సుమారు 5 లక్షల 50 వేల మున్సిపల్ నిధులతో అండర్ డ్రైనేజ్ పనుల నిర్మాణానికి స్థానిక కార్పొరేటర్ దొంతర బోయిన మహేశ్వరి కృపాసాగర్ ముదిరాజ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మహేశ్వరి కృపాసాగర్ ముదిరాజ్ మాట్లాడుతూ డివిజన్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోకల రవీందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కర్ణాకర్ రెడ్డి, కాలనీవాసులు సాగర్,శ్రీనివాస్, ఆది లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రైతు బంధు సంబరాలు



తాండూర్ ప్రజా పాలన ప్రతినిది, నియోజకవర్గంలో రైతు బంధు సంబరాలు వైభవంగా జరిగాయి తాండూరు మార్కెట్ కమిటీ సమీపంలో రైతు బంధు సంబరాలు సంబరంగా జరిగాయి ఈ సందర్భంగా రైతులు ఆనందోత్సవాలతో గడిపారు తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ రైతుబంధు పథకం ద్వారా రైతులు సంతోషంతో ఉంటున్నారని అన్నారు రైతుబంధు పథకం కేసీఆర్ ఇచ్చిన వరం లాంటిదని రైతులు ఎన్నటికీ మరువలేనిది అని చెప్పారు వైస్ చైర్మన్ వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు రైతుబంధు కార్యక్రమం వైభవంగా జరిగింది బషీరాబాద్ ఎంపీపీ చైర్మెన్ కరుణ బషీరాబాద్ సర్పంచ్ ప్రియాంక బషీరాబాద్ సహకార సంఘం ఉపాధ్యక్షుల%బపాల్గొన్నారు అజయ్ ప్రసాద్ టిఆర్ఎస్ నాయకులు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## "సామాజిక మాధ్యమాలలో దుష్ప్రచారాలు తగదు":జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 06 ప్రజాపాలన : సామాజిక మాధ్యమాలలో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారాలు, ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టవద్దని జిల్లా ఎస్పీ కె సురేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ సురేష్ కుమార్ మాట్లాడుతూ రాజకీయంగానూ, కుల, మత, ప్రాంతీయ, రాజకీయ స్ఫూర్తికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, చట్టాలకు జాతీయ సమగ్రతకు, భద్రతకు, శాంతిభద్రతలకు,విఘాతం కలిగించే విధంగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్ట ప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయన్నారు. సామాజిక మాధ్యమాలను మంచి పనులకు తప్ప, వేరే రకంగా వినియోగించే వాళ్ళ పైన ప్రత్యేక నిఘా వ్యవస్థ ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఈ తరహా కార్యక్రమాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూనే ఉంటారని, ఈ తరహా నేరాలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని శిక్షించేందుకు జిల్లాలో ప్రత్యక్షంగా (సోషల్ మీడియా మోనిటోరింగ్ సెల్)ను ఏర్పాటు చేశామన్నారు. ఇందులో 2 డీఎస్పీలు, 2 ఇన్స్పెక్టర్లు, మరియు టీమ్ సభ్యులు నిరంతరం పరిశీలిస్తారని తెలిపారు.

## అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాల పంపిణీ




బెల్లంపల్లి , డిసెంబర్ 5 , ప్రజాపాలన ప్రతినిధి: ఆలిండియా ఎస్సి ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి పేరం రాజశేఖర్, వారి సభ్యుల ద్వారా బెల్లంపల్లి పట్టణంలోనీ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థి,విద్యార్థినులందరికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్రను'జై భీమ్, కథల' పుస్తకాల్నీ బుధవారం నాడు పిల్లలకు ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల, దళితుల, అభ్యున్నతి కోసం మన రాజ్యాంగాన్ని రచించి ఎంతో కృషి చేసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచనలను, జీవిత చరిత్ర,ను విద్యార్థి దశ నుండి పాఠశాలల్లో పాఠ్యాంశంగా అందించాలని అన్నారు. తనవంతుగా అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలు ప్రచురించి పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ , ముఖ్య అతిధిగా బెల్లంపల్లి మండల విద్యాధికారి మహేశ్వర రెడ్డి. మాట్లాడుతూ అంబేద్కర్ యొక్క జీవిత చరిత్ర అందరూ తెలుసుకోవాలని ఆయన ఆలోచన మేరకు విద్యావంతులు కావాలని తద్వారా జాతి గౌరవాన్ని నిలపాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థులు మాత్రమే కాకుండా ప్రతీ ఒక్కరూ ఈ పుస్తకం చదవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, కల్పన, విజయ, పద్మజ, విద్యార్థినీ, విద్యార్థులు, సొసైటీ సభ్యులు, హాజరయ్యారు.

# మర్పల్లి మండలానికి 89 డ్రాయింగ్ ఫ్లాట్ ఫామ్స్ మంజూరు

**-ఎంపిడిఓ వెంకట్రామ్ గౌడ్**



వికారాబాద్ బ్యూరో 05 జనవరి ప్రజాపాలన : మర్పల్లి మండలానికి 89 డ్రాయింగ్ ఫ్లాట్ ఫామ్స్ మంజూరు అయ్యియని ఎంపిడిఓ వెంకట్రామ్ గౌడ్ అన్నారు. బుధవారం మర్పల్లి మండల పరిధిలోని పట్లూరు, దార్గులపల్లి, మర్పల్లి గ్రామాల సర్పంచులు దేవరదేశి ఇందిర అశోక్, గొల్ల విజయ్ కుమార్, మైమూదాబీ ఆధ్వర్యంలో సందర్శించి పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఒక్కొక్క డ్రాయింగ్ ప్లాట్ ఫార్మ్ నిర్మాణానికి 85000 రూపాయిలు ఉపాధి హామీ నుండి చెల్లించ బడుతుందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ ఎంపీడీఓలకు 100% ఇచ్చిన టార్గెట్స్ పూర్తి చేయాలని ఆదేశించారని గుర్తు చేశారు. మర్పల్లి మండలానికి 89 డ్రాయింగ్ ప్లాట్ ఫార్మ్స్ మంంజూరు అయ్యాయని అందులో 16 పూర్తైనవని 20 ప్రోగ్రెస్ లో కలవు ఇంకా మొదలు కానివి 53 ఉన్నాయని పేర్కొన్నారు. గ్రామాల వారీగా కార్యదర్శిలకు టెక్నికల్ అసిస్టెంట్ లకు లబ్ధిదారులకు మొబలైజేషన్ చ్చేయాలని సూచించారు. ఆసక్తి గల వారికి మార్కౌట్ ఇచ్చి గ్రౌండింగ్ చేయించాలని ,ఇంట్రెస్ట్ లేని వారి పేర్లు తొలగించి వారి స్థానంలో కొత్త వారిని తీసుకోవాలని ఆదేశించాడు. ఉపాది కూలీలు రోజుకు 50 మంది కచ్చితంగా ఉండాలని తెలిపారు. నర్సరీలలో బ్యాగ్ 15000 బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి చేసి విత్తనాలు నాటాలని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ నర్సరీలలో ప్రైమరీ బెడ్ ఉండాలని తెలిపారు. నర్సరీలకు ఫెన్సింగ్, బోర్డ్, స్టాక్ రిజిస్టర్లు ఉంచాలని సూరించించారు. వైకుంఠ ధామాలు అసంపూర్తిగా ఉన్న వాటిని వారం రోజుల్లో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. 100 శ్శాతం బిల్లులు చెల్లించాలని టెక్నికల్ అసిస్టెంట్ లకు తెలిపారు. తడి, పొడి చెత్త సెరిగేషన్ చేసి సేంద్రియ ఎరువు తయారీ చేయాలని కార్యదర్శులకు అదేశించారు.

# రైతు బాంధవుడు సీఎం కేసీఆర్..

**-ఎంపీపీ గడ్డం శ్రీనివాస్**



దండేపల్లి,జనవరి 05, ప్రజాపాలన : ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు భాందవుడని అని ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, రైతు సమన్వయం సమితి జిల్లా కన్వీనర్ మోటపలుకుల గురవయ్య లు అన్నారు. రైతుబంధు సంబరాల వారోత్సవాల్లో భాగంగా దండేపల్లి మండలం ద్వారక రైతు వేదిక వద్ద బుధవారం మహిళకు ముగ్గుల పోటీలు నిర్వహించి, వారికి బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా రాష్ట్రంలో సీఎం కేసీఆర్ రైతు బంధు, రైతు బీమా పథకాలను అమలుచేస్తున్నారని పేర్కొన్నారు. రైతులు పంట సాగు కోసం ఏడాదిలో రెండుసార్లు 1 ఎకరన 5,000 చొప్పున పదివేల రూపాయలు వంట పెట్టుబడి కోసం రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు సత్తయ్య, ఎంపీటీసీ లు మన్నెమ్మ. ముతే రాజన్న, ఎయంసి వైస్ చైర్మన్ రేని శ్రీనివాస్, ఉపసర్పంచ్ సిద్ధి ప్రతాప్, శంకర్రావు, రాస శ్రీనివాస్, శంకర్, అశోక్. మాజీ ఎంపీపీ బండారి మల్లేష్,పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్,ఇప్ప రమేష్, గడ్డం రాంచందర్, రైతు కో ఆర్డినేటర్ లు లక్ష్మినారాయణ, సతయ్, కిష్టయ్య, శంకరయ్య, గంగాధర్ మండల టిఆర్ఎస్ నాయకులు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చెరుకు రైతుల అభివృద్దే నా లక్ష్యం.. సి డి సి చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన లీలా ప్రసాద్..



పాలేరు జనవరి 5 ప్రజాపాలన ప్రతినిధి : రాజేశ్వరపురంలోని మధు కాన్ షుగర్ ఫ్యాక్టరీ పరిధిలోని చెరుకు రైతుల అభిద్ధికి కృషి చేస్తానని చెరకు అభివృద్ధి మండలి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాద్ పేర్కొన్నారు. మండల పరిధిలోని మంద్రాజు పల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకుడు నెల్లూరి లీలాప్రసాద్ మంగళవారం పాలేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేన్ ఇన్స్పెక్టర్ రవీందర్, ప్రమాణ స్వీకారంలీలాప్రసాద్ తో ప్రమాణం చేయించారు. అనంతరం నేలకొండపల్లి మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య అధ్యక్షతన జరిగిన సభలో లీలా ప్రసాద్ మాట్లాడారు. చెరుకు రైతుల సమస్యలను తన శక్తి మేర పరిష్కరించటానికి ప్రయత్నం చేస్తానన్నారు. రైతులు, అధికారులు సహాయ సహకారాలతో, తన శక్తి మేర న్యాయం చేస్తానన్నారు. లీలాప్రసాద్ గతంలో తెలుగుదేశం హయాంలో ఒకసారి సీడీసీ చైర్మ న్ గా పని చేశారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి నేలకొండ పల్లి మండల కన్వీనర్ శాఖమూరి సతీష్, సీడీసీ మాజీఅధ్యక్షుడు యాసా విష్ణువర్ధన్రెడ్డి, జూకూరి గోపాలరా వు, డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, నేలకొండపల్లి ఎంపీపీ వజ్జా రమ్య,నేలకొండపల్లి, మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు గండు సతీష్, పార్టీ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, తిరుమలాయపాలెం మండల పార్టీ అధ్యక్షుడు వీరన్న , పాల్గొన్నారు.

# బాల మేధావిగా దూపం చరణ్ ఎంపిక




ఇబ్రహీంపట్నం జనవరి తేది 5 ప్రజాపాలన ప్రతినిధి :బాల మేధావిగా గుర్తించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 2022 అవార్డు కు అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలో రావి నారాయణ రెడ్డి కాలనీ కి చెందిన దూపం అంజనేయులు ఆయన కుమారుడు దూపం చరణ్ కు జై భీమ్ విద్య ఫౌండేషన్ ద్వారా ఎంపిక అయ్యారు. మహనీయుల గురించి చెప్పడం సోషల్ మీడియా లో చూసి ఫోక్ సింగర్ గా, బాలమేధావిగ గుర్తించి, హైదరాబాదుకు చెందిన జై భీమ్ విద్య పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను రాజు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పురస్కారం 2022 అవార్డు మంగళవారం తెలంగాణ సారస్వత పరిషత్, తిలక్ రోడ్, అబిడ్స్ హైదరాబాద్, లో దూపం చరణ్ కు అవార్డు బహూకరించారు. అతి చిన్న వయసులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవార్డు అందుకున్నందుకు జై భీమ్ విద్య ఫౌండేషన్ యాజమాన్యానికి దూపం అంజనేయులు ఆయన కుమారుడు దూపం చరణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ కొత్త కృష్ణవేణి, డాక్టర్ ప్రతిభా లక్ష్మి, డాక్టర్ బాల్ రాజ్ కెమ్మసారం,డాక్టర్. మౌనిక పైల, జబర్దస్త్ వెంకీ, సతీష్, మేడికొండ జయలక్ష్మి, సునీత, బేడ బుడగ జంగం యూత్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కడమంచి చెన్నయ్య, పెండ్యాల సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ పార్కులో ఓపెన్ జిమ్, అభివృద్ధి పనులను పునః ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల, జనవరి 05 ( ప్రజాపాలన ప్రతినిధి): పట్టణ మున్సిపల్ రోటరీ పార్కు లో ఓపెన్ జిమ్ ను ప్రారంభించి అనంతరం పార్క్ లో వాకింగ్ ట్రాక్, టైల్స్ మరియు వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్, లైబ్రరీ చైర్మెన్ డా.చంద్రశేఖర్ గౌడ్ పునః ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ స్వరూప రాణి, స్థానిక కౌన్సిలర్ దాసరి లావణ్య ప్రవీణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షుడు గట్టు సతీష్, కౌన్సిలర్లు బొడ్ల జగదీష్, కుసరి అనిల్, కూతురు రాజేష్ , పంబాల రాము, నాయకులు డిష్ జగన్, వొద్ది రాము, డి.ఈ రాజేశ్వర్ రావు, ఏ.ఈ ఆయుబ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఎం.ఎల్.సి తాటిపర్తి జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు



వెల్గటూర్, జనవరి 05 (ప్రజాపాలన ప్రతినిధి) : ఎం.ఎల్.సి తాటిపర్తి జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలను వెల్గటూర్ మండల కేంద్రంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వద్లూరి లక్ష్మణ్ కుమార్, వెల్గటూర్ మండల శాఖ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులతో కలసి అంబేద్కర్ కూడలి వద్ద పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి 71వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి,పండ్ల పంపిణీ చేసి చేశారు. మండలంలోని జగదేవి పేట పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెరుగు మురళి గౌడ్,ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, వెల్గటూర్ సహకార సంఘం మాజీ ఉపాధ్యక్షులు గొల్ల తిరుపతి,గంద్ర శ్రీకాంత్ రావు,సింగతి వెంకటస్వామి,వార్డు సభ్యులు కొండ లక్ష్మీనారాయణ, ధావుల శశి,మన్నే జితేందర్,వేల్పుల రవి,శ్రీరాములు గంగయ్య,తిరుపతి సంఘ,సింగం లచ్చయ్య, బీడారి భూమయ్య,కుశనపెల్లి లక్ష్మణ్,గుమ్ముల వెంకటేష్,నల్ల తిరుపతి, ద్యావనపల్లి శ్రీనివాస్,జూపాక ప్రవీణ్,గుమ్ముల అజయ్,వెలగందుల సంతోష్,ఎనగందుల నరేష్,కస్తూరి తిరుమలేష్, మెరుగు సురేష్,హరీష్,మన్నే సురేష్,లక్ష్మీనారాయణ, పవన్,శ్రీనివాస్,కుశనపెల్లి దుర్గయ్య, సుధాకర్,సందీప్,అలీమ్,జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో జోరుగా పేకాట

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి: బషీరాబాద్ మండల కేంద్రంలోని జయంతి కాలనీ ఎస్సీ కాలనీ లో పేకాట జోరుగా సాగుతోంది ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో పేకాట జోరుగా కొనసాగుతున్న పట్టించుకునే నాథుడే లేడు కార్యాలయం అడ్డాగా మారింది అసాంఘిక శక్తులకు అడ్డాగా మారింది రాత్రిపూట డోర్ తలుపులు వేయకుండా వదిలేస్తున్నా దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమయంలో ఐదుగురు వ్యక్తుల ఉండకూడదని ఇబ్బందులు ఉన్నప్పటికీ పేకాట జోరుగా కొనసాగుతోంది పేకాట ఆడే దొంగతనాలు జరుగుతున్నప్పటికీ పట్టించుకున్న నాథుడే లేడు.

## లక్ష్మీపురం గ్రామంలో కరోనా,ఒమిక్రాన్ పట్ల అవగాహన సదస్సు: ఎస్ఐ తేజావత్ కవిత



బోనకల్, జనవరి 5 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో ఎస్సై తేజావత్ కవిత కరోనా, ఒమిక్రాన్ పట్ల గ్రామ ప్రజలకు యువతకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరూ సామాజిక దూరాన్ని పాటిస్తూ మాస్క్ తప్పనిసరిగా దరించాలని, కరోనా,ఒమిక్రాన్ వ్యాధులనుండి అప్రమత్తంగా ఉండాలని యువత మత్తు పానీయాలకు ఎలాంటి గొడవలకు వెళ్ళొద్దని అలాంటి వారిపై కేసులు ఉంటే భవిష్యత్తులోనే జాబ్స్ రావడానికి అడ్డుగా ఉంటాయని అలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. గ్రామంలో దుకాణాలలో అంబర్ గుట్కాలు అమ్మిన ఎడల కఠిన చర్యలు తీసుకోబడతాయని సూచించారు. మోటర్ సైకిళ్లపై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించాలని, ప్రమాదాలు జరగకుండా అరికట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ తేజావత్ కవిత ఏ ఎస్ ఐ వెంకటనారాయణ, పోలీస్ సిబ్బంది, సర్పంచ్ లక్ష్మి, ఉపసర్పచ్ ఉమ, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు కిలారు తిరుపతయ్య,వెంకటేశ్వరరావు, మద్రి రామారావు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉప్పరిగూడలో రైతుబంధు సంబురాలు



ఇబ్రహీంపట్నం జనవరి తేది 5 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ రైతు వేధికలో రైతులు జరుపుకునే రైతుబంధు సంబరాల్లో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పూలతో 'రైతుబంధు సంబరాలు జై కేసీఆర్' అని అక్షరాలతో అలంకరించిన దృశ్యం ఎంతో సంతోషకరం అని, టిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా రైతు రాజుగా మారుతున్నారని, కేసీఆర్ రైతుబంధు పథకం ద్వారా అన్నదాతల జీవితాల్లో కొత్త కాంతులు నింపుతున్నరని అన్నారు. ఈ నెల 10వ తేదీలోపు రాష్ట్ర వ్యాప్తంగా రైతుల ఖాతాల్లో రైతుబంధు పథకం ద్వారా మొత్తం రూ.50వేల కోట్లు జమ అవుతాయని అన్నారు. సంతోషంతో స్వీట్లు పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేష్, వైస్ ఎంపీపీ మీ ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణా రెడ్డి, ఉప్పరిగూడ గ్రామ సర్పంచ్ బూడిద రామిరెడ్డి, ఉప సర్పంచ్ బూడిద నరసింహారెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి,రైతు వేదిక మొద్దు అంజిరెడ్డి, వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు చిలకల బుగ్గ రాములు, జర్కోని రాజు, అగ్రికల్చర్ ఏవో హరిప్రసాద్, ఏ ఈ ఓ రఘు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## అంధులకు అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ
### –చిన్న జీయర్ స్వామీ



వేడిపల్లి, జనవరి5 (ప్రజాపాలన ప్రతినిధి) :అంధులకు అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ అని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామీజీ పేర్కొన్నారు. లూయిస్ బ్రెయిలీ డే సందర్భంగా శంషాబాద్ ముచ్చింతల మండలంలో నేత్ర విద్యాలయ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల ఫర్ బ్లైండ్ లో లూయిా బ్రెయిలీ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిన్న జీయర్ స్వామీ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నజీయర్ స్వామి మాట్లాడుతూ అంధుల పాలిట బ్రెయిలీ లిపి అని వెల్లడించారు లక్షలాదిమంది అంధులకు మంచి విద్యాభ్యాసం కోసం లిపి ఎంతగానో ఉపయోగపడుతూ ఉన్నతస్థానాల్లో నిలుస్తున్నారని స్పష్టం చేశారు. అంధుల జీవితాల్లో వెలుగు నింపిన లూయిా బ్రెయిలీ చిరస్మరణీయుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామీజీతో పాటు తెరాస రాష్ట్ర నాయకులు డాక్టర్ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కేంద్రం అనంతగిరి
### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ బ్యూరో 05 జనవరి ప్రజాపాలన : ఆధ్యాత్మిక కేంద్రం అనంతగిరి క్షేత్రమని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. బుధవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ హిందు జనశక్తి ఆధ్వర్యంలో మాణిక్ భక్త బృందము ప్రభునగర్ వారు నిర్వహించిన లిఅనంత "గిరి" ప్రదక్షిణలి పాదయాత్ర లో పాల్గొని, శ్రీ బగ్గరామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముచుకుందా ఝరీ ఆధ్యాత్మిక సిరి మన అనంతగిరి సంపదను భావితరాలకు తరగని సంపదగా అందిద్దామని లిఅనంత "గిరి" ప్రదక్షిణలి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, హిందూ సంఘాల ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.


**ప్రజాపాలన**

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోద మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోద మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేదు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## సంక్రాంతి పండుగ కానుకగా
## రేషన్ షాప్ లో నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలి



ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 5ప్రజాపాలన ప్రతినిధి : మంచాల మండలం వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు నిరుపేద ప్రజల కోసం ప్రతి నెల రేషన్ షాప్ లో అన్ని రకాల నిత్యావసర సరుకులు సరఫరా చేసేవారు కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిన అయ్యిన తరువాత వివిధ కారణాలతో చాలా మంది రేషన్ కార్డులు తొలగించటమే కాకుండా గత ప్రభుత్వాలు సరఫరా చేసే అన్ని నిత్యావసర సరుకులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోతలు విధించి ఒక బియ్యం పంపిణీ కె పరిమితం అయ్యి పేద ప్రజల నడ్డి విరిసింది అన్నారు. గత ప్రభుత్వాలు పేద ప్రజల కోసం ప్రతి నెల బియ్యం తో సహా వివిధ నిత్యావసర సరుకులు పంపిణీ చేయటంతో ఒక నెల రోజులు పేద ప్రజల జీవనం సాగేది అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయ్యిన తరువాత రేషన్ షాప్ లో నిత్యావసర సరుకుల కు కోతలు విధించటంతో విపరీతంగా ధరలు పెరిగి పోయిన నిత్యావసర వస్తువులు మార్కెట్లో కొనాలి అంటే మధ్య తరగతి కుటుంబాల ప్రజలు నాన ఇబ్బందులు పడుతున్నారు వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి. సంక్రాంతి పండుగ కానుకగా ప్రజలకు నిత్యం వాడుకునే నూనె చెక్కర పప్పులు గోధుమలు సబ్బులు ఉప్పు ఇంకా ప్రజలకు అవసరం ఉండే అన్ని నిత్యావసర సరుకులు ప్రతి నెల పంపిణీ చేసి నిరుపేద ప్రజలను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ మండలం కన్వీనర్ నేనవత్ శ్రీనివాస్ నాయక్ మండలం నాయకుడు సపవట్ పాండు నాయక్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో అభివృద్ధి పనులు త్వరితగతిన
## పూర్తిచేయాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 04(ప్రజా పాలన) : జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను సంబంధిత శాఖల అధికారులు సమన్యాయంతో త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఉన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో జిల్లా అదనపు కలెక్టర్ వరుణ్ రెడ్డి, జడ్పీ చైర్పర్సన్ కోవా లక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు లతో కలిసి జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులపై రోడ్లు, భవనాలు, పంచాయతీ రాజ్,మిషన్ భగీరథ, గ్రామీణ నీటిపారుదల శాఖలు, వివిధ శాఖలజిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో,సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రహదారులు, అంతర్గత రహదారుల నిర్వహణ నీటిపారుదల పైపులైన్లు, సీసీ రోడ్లు, పెండింగ్లో ఉన్న పనులను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పూర్తి చేయడంతో పాటు, గ్రామాల పరిధిలో మంజూరైన రోడ్ల నిర్మాణానికి ప్రణాళికా పరంగా పనులు చేపట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో కోవిడ్ వ్యాక్సినేషన్ రెండు డోసులను పూర్తి స్థాయిలో అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం 15, 18 సం,పిల్లలకు సైతం వ్యాక్సినేషన్ అందించే కార్యక్రమాన్ని చేపట్టిందని, విస్తృత ప్రచారం నిర్వహించి ప్రతి ఒక్కరు వ్యాక్సినేషన్ తీసుకునేల చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ ఈ ఈ పెద్దయ్య, రామ్మోహన్ రావు, డీఈలు, ఏఈ లు,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా రాష్ట్ర ప్రధాన
## కార్యదర్శి మల్లు లక్ష్మి సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు



ఇబ్రహీంపట్నం జనవరి 5ప్రజాపాలన ప్రతినిది :బుధవారం రోజు రాష్ట్రవ్యాప్తత పిలుపులో భాగంగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో త్రిశక్తి కాలనీ నీ ప్రజలను కలిసి సభ్యత్వ నవోదు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. మల్లు లక్ష్మి హాజరై మాట్లాడుతూ బృందావన్ కాలనీ లో మహిళలతో కలిసి సభ్యత్వ కార్యక్రమం లో మహిళా హక్కులపై గళంఎత్తాలి అని మహిళలకు పిలుపునిచ్చారు. 1936 నుండి ఏర్పడిన దగ్గర నుండి మహిళా సమస్యలపై నిరంతరం నికరంగా నిలబడి పోరాడుతుందని ఆమె అన్నారు. పోరాటాల ఫలితంగా ఆస్తి హక్కు చట్టం పనికి తగ్గ కూలీ ఇవ్వాలంటూ లైంగిక వేధింపులపై నిర్భయ చట్టాన్ని అనేక చట్టాలను సాధించుకున్న ప్పటికీ చట్టాలను అమలు చేయడం ప్రభుత్వం విఫలమైందన్నారు. విద్య వైద్యం మహిళలు అనేక రంగాలలో రాజకీయాలలో క్రీడలలో ప్రతిభను కనబరుస్తున్నారు అని ఆమె అన్నారు. స్వతంత్రం వచ్చి డెబ్బై ఐదు సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఇంకా స్త్రీ రెండవ తరగతి పౌరులుగా నేటికీ గుర్తింపబడుతుంది అని ఆందోళన చెందారు ఆర్థికంగా రాజకీయంగా సామాజిక రంగాలలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. డబల్ బెడ్ రూమ్ లు ఇండ్లు ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా దళిత బంధు ఇవ్వాలని నేటికీ రాష్ట్రంలో ఆసరా పింఛన్లు ఇవ్వడం లేదని ఆమె తెలియజేశారు. ఒంటరి మహిళల ఒంటరి మహిళ పిల్లలను పూర్తి బాధ్యతను ప్రభుత్వమే తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం, విజయ, కోపుల సుమలత, ఐద్వా నాయకురాలు భాగ్యమ్మ, కవిత, భవిత, అశ్విని, తదితరులు పాల్గొన్నారు.

## చెత్తను ఊడ్చి నిరసన తెలిపిన బీజేపీ నాయకులు



జగిత్యాల, జనవరి 5 (ప్రజాపాలన ప్రతినిధి): బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అరెస్ట్ తో రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు రోజుకోరీతిలో నిరసనలు చేపట్టారు. బుధవారం రాష్ట్ర పార్టీ ఆదేశాలతో స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట బిజెపి నాయకులు చీపుర్లు పట్టి ఆ మాదానంను ఊడ్చి తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియంత పాలనను తలపిస్తోందన్నారు. ప్రజాసమస్యలపై ప్రశ్నించే హక్కును హరించి వేస్తోందన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన దానికి బండి సంజయ్ ను అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. తప్పుడు కేసులు పెట్టి జైలుపాలు చేయాలని ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఉద్యోగుల బదిలీలకై తెచ్చిన జీ.ఓ.317 సవరణ చేయాలనే డిమాండ్ తో జన జాగరణ చేపడితే అన్యాయంగా అరెస్ట్ చేశారన్నారు. తప్పుడు కేసులతో పోరాటం ఆగదని వారు హెచ్చరించారు. రాష్ట్రంలో సైనిక పాలనను మరిపించేలా పోలీసు పాలన నడుస్తోందని వారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిల్ల సత్యనారాయణ, చిలకమర్రి మదన్ మోహన్, పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ పవన్ సింగ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొక్కు గంగాధర్, మత్స్యశాఖ జిల్లా కన్వీనర్ జుంబర్తి దివాకర్, బైరి రాజేందర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రాపర్తి రాజు, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు రవితేజ, దళితమోర్చా పట్టణ అధ్యక్షులు నక్క జీవన్, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రేమసాగర్, ఉపాధ్యక్షులు నరేందర్, బీజేపీ సీనియర్ నాయకులు సిపెల్లి రవి, లింగంపేట శ్రీనివాస్, కిషోర్ సింగ్, శ్రీకాంత్ రావు, పలువురు కార్యకర్తలు ఉన్నారు.

## ప్రజాపాలన నూతన క్యాలెండర్ ను
## ఆవిష్కరించిన డాక్టర్ నవ్య కాంత్..



తల్లాడ, జనవరి 5 (ప్రజాపాలన న్యూస్): ప్రజాపాలన జాతీయ దినపత్రిక, అనుబంధ స్నేహటీవీ నూతన క్యాలెండర్ ను తల్లాడ ప్రభుత్వ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ నవ్య కాంత్ బుధవారం తల్లాడలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నవ్యకాంత్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ఎప్పటికప్పుడు నూతన విషయాలను తెలియజేస్తున్న మీడియా పాత్ర ఎంతో కీలకమైనద న్నారు. క్యాలెండర్ లో ప్రభుత్వ సెలవు దినాలతో పాటు పండుగలకు సంబంధించినవి ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపర్వైజర్ కొత్త పెద్ద పుల్లయ్య, సీనియర్ జర్నలిస్ట్ తాళ్లూరి దర్గయ్య, రిపోర్టర్లు గొడ్ల బాబురావు, మోదుగు జయరాజు, జి. ప్రశాంత్, షేక్. మెహరాజు తదితరులు ఉన్నారు.

## మడుపల్లి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న
## భోజనం చేసిన తెరాస నాయకులు

మధిర 5 ప్రజా పాలన ప్రతినిధి :మధిర మున్సిపాలిటీ పరిధిలో మడుపల్లి గ్రామంలో ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండుతున్న తీరు, అలాగే విద్యార్థులను భోజనం ఎలా ఉంది అని అడగటంతో పాటు మెనూ ప్రకారం పెడుతున్నరా లేదా అని తెలుసుకొని విద్యార్థులతో కలిసి భోజనం చేయటం జరిగింది. అనంతరం ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం చేపట్టే పనుల్లో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పథకం లో సన్న బియ్యం అన్నదానానికి ఘనత కేసీఆర్ దక్కుతుందని అదేవిధంగా కేసీఆర్ ప్రభుత్వం అన్ని కులాలు మతాలకు రైతుకు అనేక సంక్షేమ ఫలాలు అందించి దేశంలోనే ఆదర్శంగా తెలంగాణ ప్రభుత్వం చాటిచెప్పే విధంగా కేసీఆర్ ప్రభుత్వం ఉందని తెలిపారు కార్యక్రమంలో మడుపల్లి రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తొగరు ఓంకార్,పట్టణ తెరాస కా. ని. కార్యదర్శి వేమిరెడ్డి కిరణ్, ప్రధానోపాధ్యాయురాలు మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్తమ లీడింగ్ ఫైర్ మెన్ అవార్డు గ్రహీత
## బండారు రాంబాబును ఘనంగా
## సన్మానించిన ఎఫ్ ఆర్ సి, మధిర సభ్యులు



మధిర జనవరి 5 ప్రజా పాలన ప్రతినిధి : మధిర పట్టణం ఎంప్లాయిస్ కాలనీ నందు కల ఫైర్ స్టేషన్ నందు లీడింగ్ ఫైర్ మెన్ గా పనిచేస్తున్న లిబండారు రాంబాబు ఉత్తమ ఫైర్ మెన్‌లి గా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ అవార్డు తీసుకున్న సందర్భంగా మధిర %ఖీ=జ% ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ మధిర అధ్యక్షులు, మండల విద్యాశాధికారి శ్రీ వై ప్రభాకర్, సిపిఐ నాయకులు బెజవాడ రవిబాబు, ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా యంఇఓ వై ప్రభాకర్ మాట్లాడుతూ 34 సంవత్సరాల పాటు లీడింగ్ ఫైర్ మెన్ గా సుదీర్ఘ సేవలకు గాను అవార్డు పొందటం గొప్ప విషయం గా పేర్కొంటూ అభినందనలు తెలియజేసారు. అనంతరం బెజవాడ రవిబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరితోనూ కలిసిమెలిసి ఉంటూ కరోనా సమయంలో కూడా చక్కగా విధులు నిర్వహించినటువంటి బండారు రాంబాబు భవిష్యత్తులో మరెన్నో అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బండారు రాంబాబు అవార్డు పొందడం వాళ్ల మదిర ఫైర్ స్టేషన్ కు జిల్లా స్థాయిలో చక్కటి గుర్తింపు లభించినట్లుగా పేర్కొన్నారు.

## బాబాసాహెబ్ విధానాల అమలుకై జాతీయ
## మాలల వేదిక పాటుపడుతుంది : కరణం కిషన్



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :బాబా సాహెబ్ అంబేద్కర్ విధానాలు, ఆశయాల అమలుకు అహర్నిశలు పాటుపడిన దివంగత నేత జాతీయ మాలల ఐక్యవేదిక వ్యవస్థాపకుడు ఆవుల బాలనాథం అడుగుజాడల్లో నడుస్తూ దళితులకు అన్నిరంగాల్లో తోడ్పాటు అందిస్తామన్నారు జాతీయ మాలల ఐక్యవేదిక అధ్యక్షుడు కరణం కిషన్. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ మాలల ఐక్యవేదిక అనగానే ఆవుల బాలనాథం పేరు గుర్తుకు వస్తుందన్నారు. బహుజనులకు రాష్ట్రంలో ఎక్కడ అన్యాయం జరిగినా ఐక్యవేదిక ముందుండి పోరాటం చేస్తామన్నారు. నూతనంగా నియమితులైన కార్యవర్గం అందరికీ అందుబాటులో ఉంటామని, బహుజనుల రాజ్యాధికారం కొరకు కృషి చేస్తామన్నారు. తమకు రిజర్వేషన్ల కంటే రాజ్యాధికారం సాధించడమే ముఖ్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు ఆవుల సుధీర్,కంచిమి లక్ష్మణ్, మన్నెశ్రీ రంగా, మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్. రాములు

## కొన్ని గుర్తులు

చెరువు వెంట కుంటలవెంట పెరండ్ల గట్లవెంట తిరిగి ప్రకృతి ఆస్వాదించడానికి నాకు మరో గ్రూపు స్నేహితులుండేవారు. మేనబావమరిది బేతి ఆనందం, భోగదశరథం, కట్ల రాజన్న ఎంకటి, బూసచిన్నలింగన్న మొదలైన గ్రూపు ప్రకృతికీ పిల్లల ప్రకృతికీ మధ్య అనుసంధానంగా ఉండేవాళ్ళు. ఎండ్రకాయలు పట్టడం, ఎర్రలు గుచ్చి గాలం వేసి చేపలు పట్టడం, కాల్వ నీళ్లకు పంచె అడ్డం వేసి వలగా మార్చి చేపలు పట్టడం, చెరువు కట్టవెంట, పెరండ్ల వెంట గల సీతాఫలాల కాయలు తెంపుకొని తేవడం యివన్నీ మా ఆటల్లో భాగమే.

పెరటి కంచెల ముళ్ల మీద ఎక్కి పారి కాసేపు కాకర, బోడ కాకరకాయలు, రకరకాల పూలు యధేచ్ఛగా తెంపుకొచ్చేవాళ్ళం. మొగలి పూల కోసం బావుల వెంట తిరిగేవాళ్ళం. బూసలింగన్న బావిలోకి వంగిన మొగలిపొదల నుండి మొగలిపూలను తెంపుకొచ్చేటప్పుడు చూడాలి ఆ సాహసాన్ని.

మా అన్న, ఆనందం, రాజనర్సు, నలువాల హనుమాండ్లు తదితరులం కలిసి మోతె చెరువుకు వెళ్ళేవాళ్ళం. ఎండిన సొరకాయను వీపుకు కట్టుకుని 'మోతె చెరువు'లో ఈత నేర్చుకోవడం ఎంతో భయంగా, ఎంతో సాహసంగా ఉండేది. రోజూ చెరువు స్నానానికి వెళ్ళడం అదొక మధురానుభూతి. ఇంటి నుండి తూర్పు దక్షిణం మూల్లో కిలోమీటరు దూరంలోనే చెరువు వర్షాకాలంలో రేగడి మట్టి భూముల్లో బురదల్లో కాళ్లు దిగబడినా, జారి అడ్డంపడినా వెనువెంటనే పక్కవాడు హేళనగా నవ్వితే నేనూ నవ్వేసేవాడనిని. హేళనగా నవ్వే ఆ నవ్వే రోషాన్ని తెప్పించి బాధల్ని తేలికగానే తొలగించి స్ఫూర్తినిచ్చేది.

ఆట పాటలే బడి అనీ – బడి అంటే ఆటపాటల్లాగే ఉండాలని ప్రపంచ వ్యాప్తంగా ఎందరో విద్యావేత్తలు ఎన్నో ప్రయోగాలు చేశారు. నాకా వయసులో వీరి ప్రయోగాలేమీ తెలియకుండానే నా ప్రాథమిక విద్యాదశ అంతా ఆట పాటల్లోనే గడిచింది. మధ్య తరగతి కన్న దిగువ ఉండి బాల కార్మికులుగా మారకుండా ఉన్న పిల్లలకు యిప్పటికీ గ్రామాల్లో ఆటపాటలే బడి. ఈ శ్రేణి పిల్లల్లోనే సృజనాత్మకత, వ్యక్తిత్వం గొప్పగా వికసిస్తుంది.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# దేవరుప్పల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిల్లలకు టీకాలు

హైదరాబాద్ 4 జనవరి ప్రజాపాలన ప్రతినిధి: కోవిడ్ మహమ్మారి బారినుండి పిల్లలను కాపాడడానికి ముందస్తు జాగ్రత్తలు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్నది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం గా 15 నుండి 18 సంవత్సరాల వయస్సు గల వారికి (అంటే 2007 వ సంవత్సరం లేదా అంతకు ముందు జన్మించిన వారు) ముమ్మరంగా కరోనా టీకా వేయడం జరుగుతుందని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రకటించారు. జనగాం జిల్లా దేవరుప్పల మండల పరిధిలో వైద్య ఆరోగ్య శాఖ లెక్కల ప్రకారం 15-18 సంవత్సరాల వయస్సు గల పిల్లలు దాదాపు 1880 వరకు ఉన్నారని అంచనా. నేటికీ 100 టీకాలను అర్హత గల పిల్లలకు వేయడం జరిగిందని సంబంధిత అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర



వ్యాప్తంగా జనవరి 3వ తేదీ నుండి ప్రారంభించామని దేవరుప్పల వైద్య అధికారి డాక్టర్ కిషోర్ తాల్క తెలియజేశారు. తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకొని అర్హత గల పిల్లలకు ముందు జాగ్రత్త గా ఈ టీకాను తప్పకుండా వేయించాలని సూచించారు. స్థానిక సర్పంచ్ లు, యంపిటిసిలు, యంపిపిలు, జడ్పిటిసిలు, నాయకులు మరియు ఉపాధ్యాయులు అర్హత గల పిల్లలకు టీకా లు వేయించుకునే విధంగా చూడాలన్నారు. ప్రతి సమావేశంలోను జిల్లా పరిషత్ పాఠశాల మరియు కళాశాలల్లో ఉపాధ్యాయులు లెక్చరర్ లు కరోనా టీకా విషయం లో విద్యార్థులకు అవగాహన కల్పించాలని మండల వైద్యాధికారి డాక్టరు కిషోర్ తాల్క ఈ సందర్భంగా కోరారు. టీకా నియమ నిబంధనలు ఈ క్రింది విధంగా ఉన్నాయని వైద్య అధికారి తెలిపారు. ౹15-18 సంవత్సరాల వయస్సు వారికి కోవిడ్ వాక్సినేషన్ సూచనలు:౹ 2007లో లేదా అంతకు ముందు జన్మించినవారు ఈ వేసుకోవడానికి అర్హులు. జనవరి 3, 2022 నుండి ఈ టీకా కార్యక్రమం ప్రారంభం అయినదన్నారు. ఈ వయసు పిల్లలకు ౹కోవాక్సిన్ టీకా మాత్రమే౹ ఇవ్వడం జరుగుతుందన్నారు. ౹మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేవరుప్పల లో మాత్రమే౹ 15-18 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఈ సెషన్స్ ౹వేరుగా౹ నిర్వహించ బడుతుందని తెలిపారు. ఆధార్ లేదా విద్యార్థి గుర్తింపు కార్డ్ తో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. టీకా వేసిన తర్వాత దాదాపు అర గంట అక్కడే వేచి ఉండాలన్నారు. మొదటి డోసు టీకా వేసుకున్న తర్వాత 2వ డోస్ టీకా 28 రోజుల తర్వాత తీసుకోవాలన్నారు. ఏ కారణం చేతనైనా టైఫాయిడ్ తదితర వాక్సిన్ లు తీసుకున్న వారు ఆ తేదీ నుండి 4 వారాల తర్వాత ఈ టీకా తీసుకోవాల్సిందిగా సూచించారు. కోవిడ్ వ్యాధి వచ్చి తగ్గిన వారు 3 నెలల తరువాత కోవిడ్ టీకా తీసుకోవచ్చు అని దేవరుప్పల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ కిషోర్ తాల్క తెలియజేశారు. ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారుల సహకారంతో మండలం లో అర్హత గల పిల్లలకు టీకా సకాలంలో పూర్తి చేయడం జరుగుతుందని దేవరుప్పల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి తెలిపారు. మాస్కు ధరించడం, భౌతిక దూరం పాటించడం, చేతులను ఎప్పటికప్పుడు శుభ్ర పరచుకోవడం ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని అని అన్నారు. ఇలాంటి ముందు జాగ్రత్తలు తీసుకుంటే కరోనా బారిన పడకుండా ఉంటుందని డాక్టర్ సలహా ఇచ్చారు.

## రావినూతల పాఠశాలలో వ్యాక్సినేషన్ కార్యక్రమం

బోనకల్ ,జనవరి 5 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని రావినూతల ప్రాథమిక పాఠశాల నందు కరోనా వ్యాక్సిన్ 15 సంవత్సరాలు నిండిన వారికి వ్యాక్సిన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ మాట్లాడుతూ కరోనా, ఓమీక్రాన్ పట్ల పిల్లలపై జాగ్రత్తలు పాటించాలని, ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించే ఏ విధంగా పిల్లలకు సూచనలు సలహాలు ఇవ్వాలని, పాఠశాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సర్పంచ్ ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



సర్పంచి కొమ్మినేని ఉపేందర్, ఉప సర్పంచ్ బోయినపల్లి కొండలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇందిరా జ్యోతి, ఎస్ఎంసి చైర్మన్ రామారావు, ఎంపీటీసీ కందిమళ్ళ రాధ, మరియు ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అలంకరణ అనంతరం భక్తులకు దర్శనమిచ్చిన మెయిన్ రోడ్ లోని వినాయకుడు

మధిర జనవరి 5 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మున్సిపాలిటీ పరిధిలో మధిరలో మెయిన్ రోడ్ లో వినాయకుడు దేవాలయంలో ప్రతి బుధవారం జరిగే స్వామి అలంకరణ లో భాగంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు తో మధిర వినాయకుని గుడిలోప్రత్యేక పూజలు. ఉదయం నుంచే స్వామివారి అభిషేకాలు ప్రత్యేక పూజలు తో భక్తులు స్వామికి పూజలు చేసుకొని దాతల సహకారంతో



అన్నదాన వితరణ మధ్యాహ్నం జరుగుతుందని ఆలయ కమిటీ అర్చకులు తెలిపారుఅనంతరం ఈ సందర్భంగా అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామి ని అర్చన తో గోత్రనామాలతో భక్తుల కోసంపూజారి రవిశాస్త్రి భక్తుల కోసం ప్రత్యేక పూజలునిర్వహించి,గోత్రనామాలు చెప్పి అనంతరం తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు

## బనిగండ్లపాడు గ్రామంలో రైతు బంధు సంబరాలు...



ఎర్రుపాలెం డిసెంబర్ 5 ప్రజా పాలన ప్రతినిధి: బనిగండ్లపాడు గ్రామంలో రైతుబంధు సంబరాలను ప్రారంభించిన ఎంపీపీ దేవరకొండ శిరీష. ఈ కార్యక్రమంలో దేవరకొండ శిరీష మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుబంధు పథకం ద్వారా ఇప్పటి వరకు రైతులకు 50 వేల కోట్ల రూపాయలు సమకూర్చినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ రైతు బంధు పథకం ద్వారా రైతుల కళ్లల్లో ఆనంద నింపారని ,అందుకుగాను రైతు సోదరులు అందరూ కెసిఆర్ కి రుణపడి ఉండాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఎరుపాలెం మండలం అగ్రికల్చర్ ఆఫీసర్ విజయభాస్కర్ రెడ్డి, బనిగండ్లపాడు సర్పంచ్ జంగా పుల్ల రెడ్డి, రైతు సమన్వయ సమితి సభ్యురాలు త్రివేణి, టిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఉమా మహేశ్వరి, మీనవోలు సొసైటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, పెద్ద గోపారం సొసైటీ చైర్మన్ శీలం అక్కి రెడ్డి, ఎన్నం సత్యనారాయణ రెడ్డి, వివిధ సొసైటీల ఏ ఈ ఓ లు మరియు సి ఈ ఓ లు మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.





## భరత్ విద్యార్థులు ఆధ్వర్యంలో జై కేసీఆర్ రైతుబంధు వర్ధిల్లాలి అనే అక్షరాల మాలగా ఏర్పాటుచేసిన విద్యా సంస్థ విద్యార్థుల కళా నైపుణ్యం అభినందనీయం

మధిర జనవరి 5 ప్రజా పాలన ప్రతినిధి : మధిర పట్టణంలోని భరత్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఖమ్మం జడ్పి చైర్మన్ లింగాల కమల్ రాజు సూచనల బుధవారం నాడు మధిర పట్టణంలోని



వ్యవసాయ మార్కెట్ యార్డు నందు రైతుబంధు ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు జై కెసిఆర్ రైతుబంధు వర్ధిల్లాలి అనే అక్షరమాలగా ఏర్పడి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పాల్గొని విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తూరు నాగేశ్వరరావు,భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకట రెడ్డి,మధిర మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం విద్యాలత,టిఆర్ఎస్ పార్టీ మండల,పట్టణ అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు,కనుమూరి వెంకటేశ్వరరావు,యువజన నాయకులు కూన నరేందర్ రెడ్డి,వాల్మీకి పవన్,రామన్,ఇక్బాల్, నాని తదితరులు పాల్గొన్నారు.

# ఓకే విధంగా తొలిగింపు ఉండాలి

### తొలిగించే మట్టి ప్రైవేటు వ్యక్తులకు తొలకం ఎమిటి

### యమాల గోపాల్ రావు సిపిఐ పార్టీ వైరా మండల కార్యదర్శి



వైరా మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పేరుతో చేస్తున్న పనులు అందరికీ ఓకే రకంగా ఉండాలి. రింగ్ రోడ్డు నుండి మధిర రోడ్డుకిరువైపులా 55 అడుగుల కొలతలతోవెడల్పు పెట్టి తీసిన అధికారులు ఒక పక్క 50 అడుగులు తీయడం వెనుక ఆంతర్యం ఏమిటి అని సిపిఐ మండలం కార్యదర్శి గోపాల్ రావు అన్నారు. మంగళవారం మంగళవారం వైరా లో గోపాలరావు మాట్లాడుతూ ఖమ్మం రోడ్డు కిరువైపులా 55 అడుగుల కొలతలతో కొలతలు పెట్టి పేద వారు బ్రతుకుతున్నారు వ్యాపార గృహాలను కూల్చి మరొక ప్రక్క 50 అడుగుల కొలతలతో పెట్టటం ఏమిటి ఈ మునిసిపాలిటీ అధికారులు ఉన్నవారికి ఒక రకంగా లేని వారికి మరొక విధంగా వ్యవహరిస్తున్నారు ఇట్టి గ్రావెల్ ను ప్రైవేటు స్థలాల్లో తోలటం ఎంతవరకు సమంజసం గవర్నమెంట్ స్థలాల్లో ఎత్తుపల్లాలు లేవా గవర్నమెంట్ స్థలాల్లో గుంతలు పూడ్చుడానికి పనికి రాద అని అన్నారు మధిర రోడ్డు లో ఇరువైపులా తీసేటప్పుడు వైరా లో ఉన్న అన్ని డిపార్ట్మెంట్లు ఏకకంఠంతో వచ్చి పేద వారి ఇళ్లను పోల్చటం లో ఉన్న సంతోషం ఖమ్మం రోడ్ లో ఉన్న ఉన్నతమైన వారిని ముందు ఎదురుగా తీస్తున్నప్పుడు అధికారులు ఎక్కడ ఉన్నారు మీరు ఏమైపోయారు 50 అడుగులు కొలతలతో ఇది మున్సిపల్ అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంటుంది ఇరువైపులా సమానంగా తీసి ఉన్నవారికి ఒక రకంగా లేనివారికి ఒక రకంగా చేయకుండా ప్రభుత్వ సొమ్ము వృధా చేయకుండా కాపాడాల్సిన బాధ్యత ఈ అధికారులు తెలియదా అని గోపాల్ రావు డిమాండ్ చేశారు.

## బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం



బోనకల్ ,జనవరి 5 ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ ఉద్యోగుల పాలిట శాపంగా మారినటువంటి 317 జీవో ను సవరించాలని తెలంగాణ బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేస్తున్నటువంటి జాగరణ దీక్షను భగ్నం చేయడమే కాకుండా అక్రమ కేసులు బనాయించి 14 రోజులపాటు రిమాండ్లో ఉంచినా తీరుని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. వెంటనే 317 జీవోను సవరిస్తూ బండి సంజయ్ బేషరతుగా విడుదల చేయాలని నిరసన తెలియచేస్తూ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మరియు జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఆదేశాల మేరకు బుధవారం బోనకల్ మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాల ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ నాగేశ్వరరావు , యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కారంగుల మురళీకృష్ణ, బోనకల్ మండల బీజేపీ అధ్యక్షుడు విరపనేని అప్పారావు, బీజేవైఎం మండల అధ్యక్షుడు కాలసాని పరశురామ్, ఓబీసీ మండల ప్రధాన కార్యదర్శి మరీదు పరశురాముడు, గిరిజిన మోర్చా మండల అధ్యక్షుడు భూక్యా సైదా తదితరులు పాల్గొన్నారు.

## క్యామ మల్లేష్ జన్మదిన వేడుకలు



ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 5ప్రజాపాలన ప్రతినిధి : టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ అన్న జన్మదిన వేడుకలు సందర్భంగా ఇబ్రహీంపట్నం సమీపంలోని వినోబా నగర్ లో స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ లో మరియు మాతా పితా ఆశ్రమాలలో జన్మదిన వేడుకలు నిర్వహించి వారికి అందులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. టిఆర్ఎస్ అభిమానులు పైలెట్ ప్రశాంత్ యాదవ్, అచ్చన శ్రీకాంత్ కురుమ, గొట్టం కార్తీక్ , అచ్చన మల్లేష్, పల్లి యాదవ్, సాయియాదవ్, శివ యాదవ్, లాలూ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## పదిహేను సంవత్సరాల్లో దాటిన విద్యార్థులకు కోవిడ్ వ్యాక్సిన్

వైరా ప్రభుత్వ ఆసుపత్రి నందు ఈరోజు ఇప్పుడు ఇటు జరిగినది వ్యాక్సిన్ వేయించుకున్న విద్యార్థులకు కు కేజీ



సిరిపురం సర్పంచ్ సత్య ప్రసన్న పండ్లు అల్పాహారం అందజేశారు ఈ కార్యక్రమంలో ని ఎంపీడీవో వెంకటపతిరాజు ఎం ఈ ఓ వెంకటేశ్వరరావు మాజీ ఎం ఈ ఓ ఎస్ రామారావు డాక్టర్ సుచరిత్ర పంచాయతీ సెక్రటరీ హనుమంత్ రావు హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## టూ వీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

మధిర జనవరి5 ప్రజా పాలన ప్రతినిధిమధిర పట్టణ ఎర్రుపాలెం టూవీలర్ మెకానిక్ యూనియన్ అధ్యక్షుడు యు సాంబిరెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు యూనియన్ సమావేశం జరిగింది ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు శ్రీ కొండల రావు మరియు జిల్లా ఉపాధ్యక్షులు ఆలీ హాజరైనారు, ఈ కార్యక్రమంలో న్యూ ఇయర్ క్యాలెండర్



ఆవిష్కరణ మరియు మెకానిక్ లు ఆపదలో ఆదుకోవడానికి పొదుపు బాక్సులు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎస్కే షకూర్ గౌరవ సలహాదారుడు మస్తాన్ మధిర టౌన్ ఉపాధ్యక్షులు జాన్ సైదా సెక్రటరీ శ్రీనివాస్ కోశాధికారి మీరా ప్రచార కార్యదర్శి జాన్ టీవీఎస్ జాయింట్ సెక్రెటరీ వి ప్రభాకర్ మరియు మెకానిక్ సోదరులు ఎస్.కె చాంద్ ,బాజీ , రమేషు, ఇస్మాయిల్ సాంబ , పుల్లారావు. ఇస్మాయిల్ మరియు మెకానిక్ లు పాల్గొన్నారు. పట్టణ టూవీలర్ మెకానిక్ యూనియన్ అధ్యక్షులు యు సాంబిరెడ్డి సభ్యులు మెకానికల్ పాల్గొన్నారు.

# మెగాస్టార్ సినిమాకు టెర్రిఫిక్ ప్లాన్



మెగాస్టార్ చిరంజీవి మునుపెన్నడూ లేనంతగా స్పీడు పెంచిన విషయం తెలిసిందే. ఒక సినిమా సెట్స్ పై వుండగా ఈ మధ్య కాలంలో మరో సినిమాని మొదలుపెట్టని ఆయన తాజాగా వరుస చిత్రాల్లో నటిస్తూ షాక్ ఇస్తున్నారు. ప్రస్తుతం కొరటాల శివ డైరెక్ట్ చేస్తున్న ఆచార్య చిత్రంలో నటిస్తున్నారాయన. ఈ మూవీలో రామ్ చరణ్ కూడా ఓ పవర్ఫుల్ పాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. కాజల్ అగర్వాల్ పూజా హెగ్డే హీరోయిన్లుగా నటిస్తున్న ఈ మూవీ ఫిబ్రవరి 4న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమాతో పాటు మెగాస్టార్ మరో మూడు చిత్రాలని లైన్ లో పెట్టారు. ఇందులో మోహన్ రాజా తెరకెక్కిస్తున్న గాడ్ ఫాదర్ చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. మలయాళ సూపర్ హిట్ ఫిల్మ్ లూసీఫర్ ఆధారంగా ఈ మూవీని రీమేక్ చేస్తున్నారు. మలయాళంలో మోహన్ లాల్ కీలక పాత్రలో నటించగా హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ నటించి దర్శకత్వం వహించాడు. అఖండ అఖండ విజయాన్ని సొంతం చేసుకున్న ఈ మూవీ తెలుగు రీమేక్ గాడ్ ఫాదర్‌గా రూపొందుతోంది. తెలుగు రీమేక్ కు మోహన్ రాజా దర్శకత్వం వహిస్తున్నారు. మెగా సూపర్ గుడ్ ఫిలింస్ అధినేత ఆర్.బి. చౌదరి సమర్పణలో ఎన్ వి ఆర్ సినిమా ఎల్ ఎల్ పీ కొణిదెల ప్రొడక్షన్ కంపనీ సంస్థలపై ఎన్.వి ప్రసాద్ ఠాగూర్ మధు నిరంజన్ రెడ్డి రామ్ చరణ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలోని కీలక పాత్రల్లో యంగ్ హీరో సత్యదేవ్ యూట్యూబ్ స్టార్ గంగవ్వ నటిస్తున్నారు. కీలక అతిథి పాత్రలో బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ కనిపించబోతున్నారు. ఇప్పటి వరకు జరిగిన షూటింగ్ తో ఈ మూవీ 45 శాతం చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుత పరిస్థితులు రోజుకో తీరుగా మారుతున్న నేపథ్యంలో ఈ మూవీ షూటింగ్ కోసం చిత్ర బృందం ఓ మాస్టర్ ప్లాన్ ని సిద్ధం చేసినట్టుగా తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో బ్యాలెన్స్ షూటింగ్ ని 60 రోజుల్లో పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారట. ఓ స్టార్ హీరో సినిమా ఇలా 60 రోజుల్లో పూర్తి చేయడం మామూలు విషయం కాదు. ఈ ప్లాన్ అనుకున్న విధంగా అమలు పరిస్తే సినిమాని పూర్తి చేయడం పెద్ద కష్టమేమీ కాదని మేకర్స్ గట్టి నమ్మకంతో వున్నట్టుగా తెలిసింది. మెగాస్టార్ చిరంజీవి నటించిన ఆచార్య ఫిబ్రవరి 4న విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి సంబంధించిన ప్రచారాన్ని ఇటీవలే చిత్ర బృందం స్టార్ట్ చేసేసింది. గతంలో లాహే.. లాహే.. నీలాంబరి.. వంటి పాటలకు సంబంధించిన లిరికల్ వీడియోలని విడుదల చేసిన చిత్ర బృందం తాజాగా సానా కష్టం... అంటూ రెజీనా చిరు పై చిత్రీకరించిన లిరికల్ వీడియోని విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ పాట నెట్టింట ఓ రేంజ్ లో ఊపేస్తోంది.

## ‘పుష్ప’ పార్ట్-1 ఓటీటీ అనౌన్స్ మెంట్..!




కరోనా సెకండ్ వేవ్ పాండమిక్ తర్వాత టాలీవుడ్ నుంచి ప్రేక్షకుల ముందుకు వచ్చిన పాన్ ఇండియా మూవీ “పుష్ప: ది రైజ్”. అల్లు అర్జున్ – డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్ లో తెరకెక్కిన ఈ హ్యాట్రిక్ మూవీ డిసెంబర్ 17న విడుదలైంది. తొలి రోజు మిశ్రమ స్పందన తెచ్చుకున్న ఈ సినిమా.. టాక్ తో సంబంధం లేకుండా భారీ వసూళ్లు రాబట్టింది. పోటీగా మరో పెద్ద సినిమా ఏదీ లేకపోవడం కూడా దీనికి కలిసొచ్చింది. ఈ నేపథ్యంలో ‘పుష్ప’ పార్ట్–1 ఇప్పటికే 300 కోట్ల క్లబ్ లో చేరినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. అయితే ఇప్పుడు ‘పుష్ప: ది రైజ్’ చిత్రాన్ని ఓటీటీ వేదిక మీదకు తీసుకురావడానికి సన్నాహాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. ఈ మూవీ డిజిటల్ రైట్స్ ని ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో భారీ ధరకి దక్కించుకున్నట్లు సమాచారం. సహజంగా స్టార్ హీరోల సినిమాలు విడుదలైన నాలుగు వారాల తర్వాతనే ఓటీటీలో స్ట్రీమింగ్ పెడుతుంటారు. కానీ ఇప్పుడు అల్లు అర్జున్ సినిమాని నెల రోజుల కంటే ముందే స్మాల్ స్క్రీన్ మీదకు తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం “పుష్ప” పార్ట్–1 చిత్రాన్ని జనవరి 7న అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ చేయనున్నారు. కోవిడ్ కారణంగా థియేటర్లు క్లోజ్ చేస్తున్న నేపథ్యంలో సంక్రాంతి ఫెస్టివల్ సీజన్ ను క్యాష్ చేసుకోవచ్చనే ఆలోచనతో ఓటీటీ దిగ్గజం ఈ నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వెలువడనుంది. ఇదిలా ఉంటే ‘పుష్ప’ ఓటీటీ రిలీజ్ విషయంలో అల్లు అర్జున్ అభిమానులు కాస్త నిరుత్సాహంగానే ఉన్నారని తెలుస్తోంది. థియేటర్ల నుంచి ఈ సినిమాకి ఇంకా రెవెన్యూ వచ్చే అవకాశం ఉందని బన్నీ ఫ్యాన్స్ భావిస్తున్నారు. ‘ఆర్.ఆర్.ఆర్’ ‘రాధే శ్యామ్’ సినిమాలు వాయిదా పడటంతో పుష్ప మొదటి భాగానికి మరికొన్ని వసూళ్లు వచ్చే అవకాశం ఉందని కామెంట్స్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ‘పుష్ప: ది రైజ్’ సినిమా తెలుగు తమిళ మలయాళ కన్నడ భాషల్లో మాత్రమే ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుందనే ఓ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. అల్లు అర్జున్ సినిమా హిందీ మార్కెట్ లో ఊహించని విధంగా కలెక్షన్స్ రాబడుతోంది. ఇప్పటి వరకు 66 కోట్ల వరకు వసూలు చేసి.. నార్త్ లో అత్యధిక కలెక్షన్స్ అందుకున్న డబ్బింగ్ మూవీస్ జాబితాలో చేరిపోయింది. ఈ సినిమా ప్రభావం ఉత్తరాదిన ఇంకొన్నాళ్లు ఉండే ఛాన్స్ ఉందని.. హిందీ వెర్షన్ ని ఓటీటీలో రిలీజ్ చేయడం లేదనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. కాగా ‘పుష్ప’ చిత్రాన్నిశేషాచలం అడవుల్లో ఎర్రచందనం బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కించారు. కూలీగా జీవితాన్ని ప్రారంభించిన ఓ యువకుడు.. స్మగ్లింగ్ సిండికేట్ ను శాసించే స్థాయికి ఎలా ఎదిగాడనేది ఈ సినిమా కథాంశం. ఇందులో పుష్పరాజ్ అనే ఊర మాస్ పాత్రలో అల్లు అర్జున్ అదరగొట్టాడు. డిఫరెంట్ మేనరిజంతో చిత్తూరు యాసలో ‘తగ్గేదే లే’ అంటూ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు. రష్మిక మందన్నా హీరోయిన్ గా నటించగా.. ఫహాద్ ఫాజిల్ – జగదీష్ – సునీల్ – అనసూయ – శత్రు – అజయ్ – అజయ్ ఘోష్ – ధనుంజయ కీలక పత్రాలు పోషించారు. ముత్తం శెట్టి మీడియా సహకారంతో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ ఎర్నేని – రవి శంకర్ ఈ చిత్రాన్ని నిర్మించారు. రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ సంగీతం సమకూర్చగా.. మిరోస్లా కుబా బ్రోజెక్ సినిమాటోగ్రఫీ అందించారు. రామకృష్ణ – మోనిక ప్రొడక్షన్ డిజైనింగ్ చేయగా.. కార్తీక శ్రీనివాస్ – రూబెన్ ఎడిటింగ్ వర్క్ చేశారు. ‘పుష్ప’ రెండో భాగం “పుష్ప: ది రూల్” ఫిబ్రవరిలో సెట్స్ మీదకు వెళ్లనుంది.

## దిల్ రాజు డైరెక్టర్ చేతికి ఎన్టీఆర్ బావమరిది



టాలీవుడ్ లో వారసుల హవా రోజు రోజుకీ పెరుగుతూనే వుంది. క్రేజీ ఫ్యామిలీల నుంచి వరుసగా హీరోలు వెండితెరకు ఎంట్రీ ఇస్తూనే వున్నారు. అయితే ఈ సారి ఓ స్టార్ హీరో ఫ్యామిలీ నుంచి ఆయన బావమరిది హీరోగా తెరంగేట్రం చేయబోతున్నారు. ఆయనే నితిన్ చంద్ర. స్వయానా యంగ్ టైగర్ ఎన్టీఆర్ కు బావమరిది ఈయన. ఎన్ స్టూడియో అధినేత నార్నే శ్రీనివాసరావు తనయుడు నితిన్ చంద్ర ని హీరోగా పరిచయం చేయాలని గత కొంత కాలంగా ప్రయత్నాలు జరుగుతూనే వున్నాయి. అయితే అవి ఇప్పటికి సెట్టయ్యాయి. ఓ గ్రామీణ నేపథ్యంలో సాగే యూత్ ఫుల్ మూవీతో నితిన్ చంద్ర హీరోగా పరిచయం కాబోతున్నారు. చాలా మంది దర్శకులని నితిన్ చంద్ర తెరంగేట్రం కోసం ప్రయత్నించారు. తేజ పేరు కూడా వినిపించింది. అంతే కాకుండా తేజ డైరెక్ట్ చేసినా నిర్మాతగా తనే వుంటానని తన సంస్థ పేరు వేసుకుంటానని నిబంధనలు పెట్టడంతో ఆ ప్రాజెక్ట్ ముందుకు కదలలేదు. డబ్బులు పెట్టి తేజ పేరు నిర్మాతగా వేయడం ఇష్టం లేకపోవడంతో ఆ ప్రయత్నాలని నార్నే శ్రీనివాసరావు విరమించుకున్నారట. అయితే ఎట్టకేలకు నితిన్ చంద్ర తెరంగేట్రానికి సంబంధించిన దర్శకుడిని పట్టేశారు. ఆయనే వేగేశ్న సతీష్. ఆయన డైరెక్షన్ లో నితిన్ చంద్రని హీరోగా పరిచయం చేస్తూ తామే నిర్మాతలుగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు నార్నే వారు. ఈ మధ్యే ఎన్టీఆర్ కూడా కథ విన్నారట. ఆయనకు కథ నచ్చడంతో గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారని తెలిసింది. ఇందులో నితిన్ చంద్రకు జోడీగా సంపద అనే కన్నడ హీరోయిన్ నటించబోతోంది. ప్రస్తుతం కోతికొమ్మచ్చి మూవీ చేస్తున్న సతీష్ వేగేశ్న.. దిల్ రాజు నిర్మించిన శతమానం భవతి చిత్రంతో దర్శకుడిగా మంచి గుర్తింపుని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఆ మూవీ తరువాత అదే తరహా సరికొత్త కథతో యూత్ ఫుల్ లవ్ స్టోరీని నితిన్ చంద్ర తో తెరకెక్కించబోతున్నారు సతీష్ వేగేశ్న. దీంతో ఈ మూవీపై నార్నే వారు చాలా సంతృప్తిగా వున్నారట. గోదావరి జిల్లాల్లో ఈ మూవీ షూటింగ్ జరగబోతోంది.

## అతిథి దేవోభవ" ట్రైలర్ ను లాంచ్ చేయనున్న హీరో నాని




ఆది సాయికుమార్ హీరోగా, నువేక్షా హీరోయిన్ గా పొలిమేర నాగేశ్వర్ దర్శకత్వం లో తెరకెక్కిన చిత్రం అతిథి దేవోభవ. ఈ చిత్రం ను జనవరి 7 వ తేదీన విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తుంది. ఈ చిత్రాన్ని శ్రీనివాస సినీ క్రియేషన్స్ పతాకంపై రాజబాబు మిర్యాల మరియు అశోక్ రెడ్డి మిర్యాల లు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం కి సంబంధించిన ప్రచార చిత్రాలు, వీడియో లు, పాటలు విడుదల అయ్యి ప్రేక్షకులను విశేషం గా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రం ట్రైలర్ ను విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తుంది. ఈ చిత్రం ట్రైలర్ నేడు సాయంత్రం 6:30 గంటలకు విడుదల కానుంది. టాలీవుడ్ హీరో న్యాచురల్ స్టార్ నాని ఈ సినిమా ట్రైలర్ ను విడుదల చేస్తున్నట్లు చిత్ర యూనిట్ ఒక సరికొత్త పోస్టర్ ద్వారా ప్రకటించడం జరిగింది. జనవరి 7 వ తేదీన విడుదల కానున్న ఈ సినిమా పై ఆసక్తి నెలకొంది.

## రానా హీరోగా ‘మన్నాడు’ రీమేక్?




తమిళంలో శింబు కథానాయకుడిగా ‘మన్నాడు’ తెరకెక్కింది. ఎస్.ఎస్.ఐ. ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మితమైన ఈ సినిమాకి వెంకట్ ప్రభు దర్శకత్వం వహించాడు. తమిళంలో క్రితం ఏడాది నవంబర్ 25వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. పొలిటికల్ డ్రామాను టచ్ చేస్తూ ఈ కథ నడుస్తుంది. తమిళంతో పాటు తెలుగులోను ఈ సినిమాను విడుదల చేయాలనుకున్నారు. ‘మన్నాడు’ అంటే ‘మహాసభ’ అని అర్థం. తెలుగులో ఈ సినిమాకి ‘ది లూప్’ అనే టైటిల్ ను ఖరారు చేశారు. పబ్లిసిటీ కూడా భారీస్థాయిలోనే ప్లాన్ చేశారు. ఇటీవల కాలంలో తమిళ హీరోలంతా టాలీవుడ్ లో తమ క్రేజ్ ను .. మార్కెట్ ను పెంచుకోవడానికి తహ తహలాడుతున్నారు. తమ సినిమాలను తమిళంతో పాటు తెలుగులోను రిలీజ్ చేయడానికి పోటీపడుతున్నారు. దాంతో తమిళంలో తన కెరియర్ ను కాపాడుకునే ప్రయత్నంలో ఉన్న శింబు కూడా తెలుగులో ఈ సినిమా భారీస్థాయిలో విడుదలయ్యేలా చూడటానికి గట్టిగానే ప్రయత్నాలు చేశాడు గానీ కుదరలేదు. కొన్ని కారణాల వలన ఈ సినిమాను తెలుగులో విడుదల చేయలేకపోయారు. ఈ నేపథ్యంలో ఈ సినిమా తెలుగు రీమేక్ హక్కులను గీతా ఆర్ట్స్ వారు తీసుకున్నారనీ అల్లు శిరీష్ హీరోగా రీమేక్ చేసే అవకాశాలు ఉన్నాయని చెప్పుకున్నారు. కానీ ఈ సినిమా తెలుగు రీమేక్ హక్కులు సురేశ్ ప్రొడక్షన్స్ చేతిలో ఉన్నట్టుగా స్పష్టమైంది. ‘మన్నాడు’ కథకి చాలా దగ్గర పోలికలు ఉన్న ఒక కథను ఒక సంస్థ వారు నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నట్టుగా సురేశ్ ప్రొడక్షన్స్ వారి దృష్టికి వచ్చిందట.

## మూడేళ్ల గ్యాప్ ని భర్తీ చేసే పనిలో యంగ్ టైగర్



పాన్ ఇండియా చిత్రం ఆర్ ఆర్ ఆర్ విడుదల వాయిదాతో ఎలాంటి సన్నివేశం ఎదురైందో తెలిసిందే. ఆర్ ఆర్ ఆర్ కారణంగా మిగతా అగ్ర హీరోల సినిమాలు వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. ఈ వాయిదాల్ని పరిశ్రమ పెద్ద నష్టంగా భావిస్తోంది. చిన్న సినిమాలు రిలీజ్ అయినా ఇండస్ట్రీకి అంతగా కలిసొచ్చేది ఉండదు. సరిగ్గా సంక్రాంతి సీజన్ లో ప్రేక్షకులు సైతం ఎంటర్ టైన్ మెంట్ ని కోల్పోవాల్సి వచ్చింది. ఇక ఆర్ ఆర్ ఆర్ లో నటించిన హీరోల పరిస్థితి అలాగే తయారైంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా నటించిన సినిమా విడుదలై మూడేళ్లు అవుతుంది. అరవింద సమేత తర్వాత తారక్ సమయం మొత్తం ఆర్ ఆర్ ఆర్ కే కేటాయించారు. మధ్యలో ఎలాంటి కమిట్ మెంట్లు లేకుండా ఉన్న సమయాన్ని ఆర్ ఆర్ ఆర్ కే అంకితం చేసారు. ఆ రకంగా మూడేళ్లు గ్యాప్ వచ్చింది. తారక్ దీన్ని బోలెడంత లాస్ గాను భావిస్తున్నారు. అయితే ఇప్పుడు లాస్ ని భర్తీ చేసే పనుల్లో నిమగ్నమైనట్లు టాక్ వినిపిస్తోంది. ఒకేసారి ఏకంగా రెండు ప్రాజెక్ట్ ల్ని ప్రారంభించి సెట్స్ కి తీసుకెళ్లాలని ప్లాన్ చేస్తున్నారుట. ఇప్పటికే కొరటాల శివతో కమిట్ ఉంది. స్క్రిప్ట్ లాక్ అయింది. ఈ నేపథ్యంలో ముందుగా ఆ చిత్రాన్ని ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నారుట. ఉప్పెన దర్శకుడు బుచ్చిబాబు సాన.. కేజీఎఫ్ దర్శకుడు ప్రశాంత్ నీల్ కూడా యంగ్ టైగర్ కి స్క్రిప్ట్ లు వినిపించినట్లు ఇప్పటికే ప్రచారంలో ఉంది. అదే నిజమైతే ఆ ఇద్దరిలో ఎవరో ఒకరికి తారక్ అవకాశం ఇచ్చే ఛాన్స్ ఉంది. అయితే బుచ్చిబాబు యంగ్ మేకర్. ఒక సినిమానే డైరెక్ట్ చేసాడు. స్టార్ హీరోలతో పనిచేసిన అనుభవం లేదు. దర్శకుడిగా ఇంకా షైన్ అవ్వాల్సి ఉంది. ఈ నేపథ్యంలో తారక్ సెకెండ్ ఆప్షన్ ప్రశాంత్ నీల్ కే ఛాన్స్ ఉంది. ఇప్పటికే ఇతను పాన్ ఇండియా డైరెక్టర్ గా వెలిగిపోతున్నాడు. ప్రస్తుతం ప్రభాస్ తో సలార్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. చాలా భాగం చిత్రీకరణ కూడా పూర్తయింది. ఈ నేపథ్యంలో ప్రశాంత్ రంగంలోకి దిగే అవకాశం కనిపిస్తోంది.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part ‘A’), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989